


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 190, పేజీలు - 08

సోమవారం, డిసెంబర్ 22, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## రాష్ట్ర ప్రభుత్వం తోలు తీస్తాం

### - సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్

- ఇప్పటివరకు ఓ లెక్క, ఇకనుంచి మరోలెక్క అన్న బీఆర్ఎస్ అధినేత
- ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక
- భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను కేంద్రం వెనక్కి పంపితే దద్దమ్మ ప్రభుత్వం ఎందుకు నోరు మూసుకుందని తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెండేళ్లపాటు తాను మౌనం వహించినా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయని ప్రభుత్వంపై గ్రామగ్రామాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బహిరంగ సభలు ఏర్పాటు చేసి, స్వయంగా తాను హాజరై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తానని చెప్పారు. ఇవాల్టి వరకు ఒక లెక్క, ఇప్పటి నుంచి మరో లెక్క రాష్ట్ర ప్రభుత్వం తోలు తీస్తామని హెచ్చరించారు. పాలన కోసం ప్రభుత్వానికి రెండేళ్ల గడువు ఇచ్చాం. కానీ ప్రజల ప్రయోజనాలు కాలరాస్తుంటే కృష్ణా, గోదావరి జలాలు తరలించుకుపోతుంటే చూస్తూ కూర్చునేది లేదన్నారు. రెండు, మూడు రోజుల్లో జిల్లాల నేతలతో సమావేశాలు ప్రారంభించి, జల దోపిడీని అడ్డుకునేందుకు మరో పోరాటం చేస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.

#### ప్రజలను టెంప్ట్ చేసి మోసంతో ఓట్లు సాధించారు..

బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం పూర్తయ్యాక తెలంగాణ భవన్‌లో మాజీ సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాలను భ్రష్టు పట్టిస్తుంది. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం సైతం రాష్ట్రాన్ని ఆగం చేస్తుంది. ఇక కేసీఆర్ చూస్తూ కూర్చోడు. రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగానే కాదు,

2లో..

## ఎంజీఎన్ఆర్ఈజీప శకం సమాప్తం

### - 'వీబీ-జీ రామ్ జీ'కి రాష్ట్రపతి ఆమోదముద్ర



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025'కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం ఆమోదముద్ర వేశారు. 'వీబీ-జీ రామ్ జీ'గా పిలిచే ఈ బిల్లు, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త చట్టం ప్రకారం గ్రామీణ కుటుంబాలకు ఏడాదికి కల్పించే కనీస పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు.

#### - కొత్త చట్టంలో కీలక మార్పులు ఇవే..

'వీబీ-జీ రామ్ జీ' చట్టం కింద గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం అవసరం లేని పనులకు ముందుకువచ్చే ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల ఉపాధి కల్పన హామీ ఉంటుంది. ఈ చట్టంలో నిధుల కేటాయింపు విధానంలో ప్రభుత్వం భారీ మార్పులు చేసింది. ఇప్పటివరకు ఉపాధి హామీ కూలీల వేతనాల భారాన్ని పూర్తిగా కేంద్రమే భరించేది. కానీ కొత్త చట్టం ప్రకారం ఇది కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో నడిచే పథకంగా మారింది. సాధారణ రాష్ట్రాల్లో కేంద్రం 60 శాతం నిధులు భరిస్తే, రాష్ట్రాలు 40 శాతం వాటా భరించాల్సి ఉంటుంది. ఈశాన్య, హిమాలయ రాష్ట్రాలకు ఇది 90:10 నిష్పత్తిలో ఉండగా, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 100 శాతం నిధులను కేంద్రమే సమకూరుస్తుంది. వ్యవసాయ పనులకు కూలీల కొరత లేకుండా ఉండేందుకు, నాట్లు, కోతల సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల వరకు పనులను తాత్కాలికంగా నిలిపివేసే వెసులుబాటును కూడా కల్పించారు.

2లో..

## టీడీపీలో కీలక నియామకాలు

### - చంద్రబాబు మార్క్ ఎంపిక



అమరావతి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. తెలుగు దేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఎంతగానో ఎదురుచూస్తున్న లోక్ సభ నియోజకవర్గాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ప్రకటించారు. సుదీర్ఘ కసరత్తు తరువాత చంద్రబాబు వీరి పేర్లను ఖరారు చేసారు. సామాజిక సమీకరణాలను సీనియార్టీ - విధేయత పరిగణలోకి తీసుకొని వీరిని చంద్రబాబు ఎంపిక చేసారు. కొత్తగా నియమితులైన నేతలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ముఖ్యమంత్రి టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించారు. 25 లోక్ సభ నియోజకవర్గాలకు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు నియామకం పూర్తయింది. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ సీనియార్టీ ప్రకారం పార్టీ పదవులను ప్రకటించారు. జిల్లా అధ్యక్షుల్లో బీసీకి చెందిన వారు 8 మంది, మైనార్టీ నుంచి ఒకరు, ఓసీ నుంచి 11 మంది, ఎస్సీ నుంచి నలుగురు, ఎస్టీ నుంచి ఒకరు ఉన్నారు. అదే విధంగా పార్టీ ప్రధాన కార్యదర్శులను ఎంపిక చేసారు. అనకాపల్లి అధ్యక్షుడిగా బత్తుల తాతయ్య బాబు ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడును ప్రకటించారు. అదే విధంగా అరకు కు తేజోవతి - దత్తి లక్ష్మణరావును

2లో..

## తెలంగాణలో ఎస్ఐఆర్ అమలు

### - సీఈసీ జ్ఞానేశ్ కుమార్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) విషయంలో తెలంగాణ త్వరలో దేశానికే ఆదర్శంగా నిలవనుందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వో) సమావేశంలో ఆయన మాట్లాడారు. తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే జరగనుందని తెలిపారు. ఇటీవలే బీహార్‌లో ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా

2లో..

## దమ్ముంటే చర్చకు రా

### - కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి ఛాలెంజ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. తెలంగాణ ప్రభుత్వాన్ని దద్దమ్మ ప్రభుత్వం అని, రెండేళ్ల గడువు ఇచ్చినా, ఏ అభివృద్ధి చేయలేదని, హామీలు నెరవేర్చలేదని కేసీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దెబ్బతీశారని, ఆయన చేసిన ద్రోహం ఏ ఇతర నాయకుడు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి 'చిట్ చాట్'లో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రాథమికంగా చంద్రబాబు శిష్యుడేనని, గతంలో పట్టిసీమ ప్రాజెక్టును అభినందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆయన చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. "ఆయన తమలపాకుతో కొడితే నేను తలుపు కర్రతో కొడతాను.. ఆయన విసనకర్రతో అంటే నేను నీటి తొట్టితో సమాధానం చెబుతాను" అంటూ రేవంత్ రెడ్డి తనదైన శైలిలో హెచ్చరించారు.

#### - కేసీఆర్ ఓ ఆర్థిక ఉగ్రవాది..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి రంగంలో జరిగిన అన్యాయాలపై

2లో..

## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'

### - హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించారు.

2లో..

## డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్

### - కీలక బాధ్యతలు, ఆదాయం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. వరుస పథకాలను అమలు చేస్తోంది. డ్వాక్రా సంఘాల బలోపేతం కోసం మద్దతు అందిస్తోంది. రివాల్వింగ్ ఫండ్ కేటాయింపు ద్వారా ఆర్థికంగా చేయూతనిస్తోంది. తాజాగా ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. డ్వాక్రా సంఘాలకు కొత్త బాధ్యతలు అప్పగించనుంది. ఆదాయం సైతం పెరగనుంది. ఏపీ ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు కీలక బాధ్యతలు అప్పగించనుంది. ఏపీలోని ప్రభుత్వ స్కూళ్లల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉంది.

2లో..

## మెట్రో మూడో దశ విస్తరణ

### - 178.3 కి.మీ వరకు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భాగ్యనగర వాసుల చిరకాల స్వప్నమైన వేగవంతమైన ప్రయాణాన్ని సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసింది. కేవలం నగరంలోని ప్రధాన కూడళ్లకే పరిమితం కాకుండా శివారు ప్రాంతాలను కూడా అనుసంధానిస్తూ మెట్రో మూడో దశ విస్తరణకు అడుగులు పడుతున్నాయి. దీనివల్ల హైదరాబాద్ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. హైదరాబాద్ నగరం రోజురోజుకూ విశ్వనగరంగా విస్తరిస్తోంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా రహదారులపై ట్రాఫిక్ రద్దీ కూడా విపరీతంగా పెరిగిపోయింది.

2లో..

## ఆర్టీసీలో టికెట్ లేకుండా ప్రయాణం

### - ఉచిత బస్సు ప్రయాణాల కోసం ప్రత్యేక కార్డులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అనే అంశం ఇప్పుడు ప్రతి మహిళా ప్రయాణికురాలికి ఒక వరంగా మారింది. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుండటంతో

2లో..

## చార్జీలు పెంచిన రైల్వే శాఖ

### - డిసెంబర్ 26 నుంచి అమల్లోకి కొత్త ఛార్జీలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సామాన్యుడి విమానంగా గుర్తింపు పొందిన రైల్వే ప్రయాణికులకు షాకిచ్చింది. టికెట్ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్న రైల్వే శాఖ ఇవి డిసెంబర్ 26 నుంచి అమల్లోకి వస్తున్నట్లు ప్రకటించింది. సాధారణ తరగతి టికెట్ ధరలకు సంబంధించిన 215 కిలోమీటర్ల వరకు ఎలాంటి మార్పు ఉండబోదని తెలిపింది. 215 కి.మీ. దాటితే ప్రతీ కిలోమీటరుకు పైసా చొప్పున పెరుగుతుంది. అలాగే, నాన్ ఏసీ, ఏసీ టిక్కెట్‌లపై ప్రతీ కిలోమీటరుకు 2 పైసలు చొప్పున చెప్పింది. దీని ప్రకారం 500 కిలోమీటర్లు ప్రయాణిస్తే ఇప్పుడున్న టికెట్ ధరపై అదనంగా రూ. 10 చెల్లించాల్సి ఉంటుంది. గత జులైలోనే

2లో..

# ఎంజీఎన్ఆర్ఈజీప శకం సమాప్తం

**- విపక్షాల తీవ్ర వ్యతిరేకత**

ఈ బిల్లును పార్లమెంటులో డిసెంబర్ 18న విపక్షాల నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు ఇది ఒక నిరంకుశ చట్టం అని, గ్రామీణ పేదలకు అండగా నిలిచిన యూపీఏ హయాంలోని పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించాయి. చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపి, ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కూడా ఈ చట్టం పేదల హక్కులను కాలరాస్తుందని, అధికారాలను కేంద్రీకృతం చేస్తుందని ఆరోపించారు.

**- ప్రభుత్వ వాదన ఏంటి.?**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ మార్పులను సమర్థించారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాలకు అనుగుణంగా, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన, పారదర్శకత పెంచేందుకే ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, జియో-ట్యాగింగ్ వంటి సాంకేతికతతో పర్యవేక్షణ కట్టుదిట్టం అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొంది.

# రాష్ట్ర ప్రభుత్వం తోలు తీస్తాం

ప్రధాన ప్రతిపక్షంగా మాకు ఎంతో బాధ్యత ఉంది. ఫ్రెండ్లీ పోలిసింగ్ పోయి పట్టపగలే జంట నగరాల్లో హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయి. మాకు ఓటేయాల్సిన ప్రజలను దొంగ హామీలు, మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచారు. కేసీఆర్ 2 వేలు ఇస్తే మేం 4 వేలు అన్నారు. తులం బంగారం, లక్ష రూపాయలు ఇస్తాంకొన్ని రోజులు పెండ్లి చేసుకోవద్దు అన్నారు. ఇప్పుడే బ్యాంకులో రుణాలు తెచ్చుకోండి. 2 లక్షల రుణమాఫీ అని మొత్తం 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని' కేసీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రైతు బంధు ఎగ్గొట్టారు. నిరుద్యోగ భృతి లేదు. ఉద్యోగ నోటిఫికేషన్లు లేవు. జాబ్ క్యాలెండర్లు లేవని విమర్శించారు. కేసీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'పెండింగ్ ప్రాజెక్టుల జాబితాలోకి జిల్లా ప్రాజెక్టులను చేర్చి పాలమూరును వెనక్కి నెట్టేశారు. అసలేం జరిగిందని గోదావరి, కృష్ణా ప్రాజెక్టులు ఏంటి. మనకు జరిగిన అన్యాయం ఏంటని గుర్తించాం. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కువ అన్యాయం జరిగిందని పోరాటం మొదలుపెట్టాం. బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను తీసుకొచ్చి 6 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాం. నెట్టెంపాడులో భాగంగా చిన్న ప్రాజెక్టు మీద రివ్యూ చేసి 4 టీఎంసీలకు పెంచాం. కల్వకుర్తి, బీమా ఫేజ్ 1, 2, నెట్టెంపాడుల ద్వారా రైతుల పొలాలకు నీళ్లు అందించాం. 300 కిలోమీటర్లకు పైగా కృష్ణా నది పారుతున్నా 30 వేల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదు. మిషన్ కాకతీయ ద్వారా అధిక ప్రాధాన్యం ఇచ్చి మిగతా జలాశయాలకు నీళ్లు ఉండేలా చేసి మరో లక్ష ఎకరాలకు నీళ్లు అందించాం. ఆర్డీఎస్ ద్వారాకోల్పోయిన ఆయకట్టును భర్తీ చేయడానికి తుమ్మిళ్ల లిఫ్ట్ మొదలుపెట్టి మరికొన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.

**- నీళ్లు సాధించుకునేందుకు చర్యలు తీసుకోని రాష్ట్ర ప్రభుత్వం**

పాలమూరు, రంగారెడ్డి జిల్లాలు కృష్ణా బేసిన్‌లో ఉన్నా బాధలు తప్పలేదు. అందుకే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 170 టీఎంసీలు తీసుకోవాలి. ఏపీ నుంచి వచ్చే వ్యతిరేకత సమయంలో నికర లెక్కలు తెప్పించి గతంలో సామర్థ్యంఎంత, ఇప్పుడు ఎంత అనేది పరిశీలించి అప్పటికప్పుడూ 90.8 టీఎంసీలు కేటాయించాం. ఇంకా 80 వరకు టీఎంసీలు రావాలి. వైఎస్సార్ హయాంలో 80 టీఎంసీల వరకు వాడుకున్నారు. బచావత్ ప్రకారం 45 తెలంగాణకు, మహారాష్ట్రకు 14 టీఎంసీ, కర్ణాటకకు 21 టీఎంసీ తీసుకున్నారు. ప్రాజెక్టు డీపీఆర్ లో ఉంది. మైనర్ ఇరిగేషన్ లో లాస్ అవుతున్న 45 కలిపి మొత్తం 90 టీఎంసీలు రావాలని పాలమూరు, రంగారెడ్డికి 20వేల కోట్లు ఖర్చు చేయగా 80, 90 శాతం పనులు చేశాం. పోతిరెడ్డిపాడు, తెలుగు గంగ ప్రాజెక్టులతో ఏపీ వాళ్లు నీళ్లు తీసుకోవాలని చూస్తారు. దాంతో 145 మెగావాట్ల బీహెచ్ఈఎల్ పంపులను వాడాం. భారత్‌లో ఇదే తొలి పంపు. వర్షాలు లేకున్నా సమస్యలు ఉండొద్దని రిజర్వాయర్లు నింపుకుంటున్నాం.

**- తట్టెడు మట్టి తీయని దద్దమ్మ ప్రభుత్వం ఇదీ..**

అంతలోనే ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారింది. ప్రజలు, రైతుల కోసం కొత్త ప్రభుత్వం పెండింగ్ పనులు పూర్తిచేయాలి. కానీ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా తీయలేదు. ప్రతిపనిని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తుంది. మరోవైపు చంద్రబాబు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంతో కలిసి ఇబ్బందిపెట్టేవారు. ఎన్విరాన్‌మెంట్ అసెస్మెంట్ కమిటీ పర్మిషన్ వచ్చింది. దాదాపు అనుమతులు వచ్చేస్తున్న సమయంలో చంద్రబాబు, నితీష్ కుమార్ అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు డీపీఆర్ ను వెనక్కి పంపింది. వద్దు కొనకపోతే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేసి కేంద్రం మెడలు వంచాం. కానీ ప్రాజెక్టు డీపీఆర్ వెనక్కి పంపితే సైలెంటుగా కూర్చున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలి. ప్రజల కోసం, రైతుల కోసం పోరాటం చేయదా?. కొత్త రాష్ట్రాలకు కొంత ప్రయోజనం కల్పిస్తారు. లేకపోతే కేంద్రం ఆర్బిటరేషన్ ద్వారా సమస్య తీర్చకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లాం. సెక్షన్ 3 వేస్తాం. కేసు వెనక్కి తీసుకోవాలని అప్పటి మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కోరాడంతో విత్ డ్రా చేసుకున్నాం. ఎవరికెంత వాటా రావాలో ట్రైబ్యునల్ తేల్చుతుంది. బ్రిజేష్ ట్రిబ్యునల్ 75 శాతాన్ని 65 శాతం డిపెండబిలిటీకి మార్చారు. దాంతో కృష్ణా నదిలో 811 టీఎంసీలు వచ్చాయి. బచావత్ ట్రిబ్యునల్ వచ్చాక 1005 టీఎంసీలకు పెరగడంతో మనకు వాటా వస్తుంది. ఓవరాల్ గా 160, 170 టీఎంసీలు వస్తాయని భావించాం. నియోజకవర్గానికి లక్ష ఎకరాలు లాగ మొత్తం 13.5 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయనుకున్నాం. తాజాగా కేంద్రం డీపీఆర్ వెనక్కి పంపితే దద్దమ్మ ప్రభుత్వం నోరు మూసుకుంది. ఇరిగేషన్ మంత్రి 45 టీఎంసీలకు నీళ్లు కావాలని కేంద్రానికి లేఖ ఎలా రాస్తాడు. హామీలు ఇవ్వడం కాదు, వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో దోషిగా నిలబెడతామని' అన్నారు.

# టీడీపీలో కీలక నియామకాలు

నియమించారు. కాగా, శ్రీకాకుళం అధ్యక్షుడిగా మోదవలస రమేశ్ - ప్రధాన కార్యదర్శిగా పేరికట్ల విఠల్ రావు పేర్లను ప్రకటించారు. విశాఖ కు చోడే వెంకట పట్టాభిరాం - లోడగ క్రిష్ణ, విజయనగరం కు కిమిడి నాగార్జున - ప్రసాదుల వర ప్రసాద్, అమలాపురం కు గుత్తల సాయి-పాలం రాజు, ఏలూరు అధ్యక్షుడిగా బడేటి రాధాక్రిష్ణ - ప్రధాన కార్యదర్శిగా ముత్తారెడ్డి జగ్గవరపు ను నియమించారు. ఇక కాకినాడకు జ్యోతుల నవీన్ - పెంకే శ్రీనివాస బాబు, నర్సాపురం కు మంతెన రామరాజు - పితాని మోహన రావు, రాజమండ్రికి బొడ్డు వెంకట రమణ చౌదరి - కాశీ నవీన్ నియమితులయ్యారు. ఇక బాపట్ల అధ్యక్షుడిగా సలగల రాజశేఖర్ బాబు - ప్రధాన కార్యద్శిగా నక్కల రాఘవ ను ప్రకటించారు. గుంటూరుకు పిల్లి మాణిక్య రావు - పోతినేని శ్రీనివాస రావు, మచిలీపట్నం కు వీరంగి గురు మూర్తి - గోవు సత్యనారాయణ పేర్లు ఖరారు చేసారు. నర్సారావు పేట అధ్యక్షుడిగా షేక్ జానే సైదా, ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. విజయవాడకు గద్దే అనురాధ - చెన్నుబోయిన చిట్టిబాబు, చిత్తూరుకు షణ్ముగ రెడ్డి- వై సునీల్ కుమార్ చౌదరి, నెల్లూరుకు బీదా రవిచంద్ర- చేదెర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఒంగోలు కు ఉగ్రనరసింహా రెడ్డి- కొటారి నాగేశ్వరరావు, రాజంపేటకు సగవాసి ప్రసాదబాబు - పటాన్ ఖాదర్ ఖాన్, తిరుపతికి పనబాక లక్ష్మీ - డాలర్ దివాకర్ రెడ్డి, అనంతపురంకు పూలా నాగరాజు- జీ శ్రీధర్ చౌదరి, హిందూపురంకు ఎంఎస్ రాజు - హనుమప్ప, కడపకు చదిరిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి - వైఎస్ జిబిఉల్లా, కర్నూలుకు క్రిష్ణమ్మ- పూలా నాగరాజు యాదవ్, నంద్యాల కు గౌరు చరితా రెడ్డి- ఎన్ఎండీ ఫిరోజ్ పేర్లు ప్రకటించారు.

# తెలంగాణలో ఎస్ఐఆర్ అమలు

పూర్తిచేసిన ప్రక్రియను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. అక్కడ సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నా, ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని, రీపోలింగ్ లేదా రీకౌంటింగ్ అవసరం రాలేదని గుర్తుచేశారు. ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌వోలను ఆయన అభినందించారు. భారత ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక అని, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయం వారి నిబద్ధత, కృషిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటానికి ఓటర్ల ఉదాసీనతే ప్రధాన కారణమని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకుంటూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రపంచమంతా భారత ఎన్నికల ప్రక్రియను ఎంతో ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 1995లో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ లో సభ్యదేశంగా చేరిన భారత్, మూడు దశాబ్దాల తర్వాత దానికి ఛైర్మన్‌గా ఎదగడం గర్వకారణమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే చర్చకు రా

ముఖ్యమంత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌ను ఒక "ఆర్థిక ఉగ్రవాది"గా అభివర్ణిస్తూ, 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసి రాష్ట్రానికి కేసీఆర్ మరణశాసనం రాశారని మండిపడ్డారు. 811 టీఎంసీలలో 512 టీఎంసీలను ఏపీకి కట్టబెట్టి, జలదోపిడీకి సహకరించారని ఆరోపించారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం లిఫ్టులు కట్టారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను కూడా సరిగా సమర్పించలేదని పేర్కొన్నారు.

**- కేసీఆర్ ఫ్యామిలీలో అధికారం కోసం పోరాటం**

బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత విభేదాలపై కూడా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అధికారం కోసం పోరాటం జరుగుతోందని, కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ రావు మధ్య గొడవల వల్లే కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చారని ఎద్దేవా చేశారు. సీఎం పదవి కోసం కేటీఆర్ ఇప్పటికే కొత్త బట్టలు కుట్టించుకున్నారని, మరోవైపు హరీష్ రావు రూ. 5,300 కోట్ల పార్టీ ఆస్తులను హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండి అసెంబ్లీకి రావాలని తాను కోరుకుంటుంటే, ఆయన వారసులే ఆయన రాజకీయ ఉనికిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

**- జనవరి 2 నుంచి అసెంబ్లీ సమావేశాలు**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చించడానికి జనవరి 2 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. కేసీఆర్ అబద్ధాలు చెప్పడం మానేసి, ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి ముఖాముఖి చర్చల్లో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాళేశ్వరం అవినీతి, ఇతర పాలనాపరమైన విచారణలపై కూడా తాము చిత్తశుద్ధితో ఉన్నామని, దీనిపై కేంద్రం నుంచి రావాల్సిన అనుమతుల గురించి ప్రశ్నిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**- కేటీఆర్ ఓ ఐరన్ లెగ్..**

కేసీఆర్ కుటుంబంలో వారసత్వ పోరు తారాస్థాయికి చేరిందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాజకీయాల నుండి తప్పుకున్నాక లేదా ఆయన లేని పక్షంలో తన దారి తాను చూసుకుంటానని హరీష్ రావు ఇప్పటికే చెప్పకనే చెప్పారని రేవంత్ పేర్కొన్నారు. పార్టీలో కేటీఆర్ నాయకత్వం విఫలమైందని, ఆయన ఒక 'ఐరన్ లెగ్' అని తేలిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో పార్టీ పగ్గాలను హరీష్ రావుకు అప్పగించాలనే డిమాండ్ బీఆర్ఎస్ శ్రేణుల్లో బలంగా వినిపిస్తోందన్నారు. కేటీఆర్ తన తండ్రి కుర్చీని కోరుకుంటుంటే, హరీష్ రావు మాత్రం ఆయన రాజకీయ పతనాన్ని లేదా అంతాన్ని కోరుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'

ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ఏటా చేపట్టే శీతాకాల పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా శీతాకాల పర్యటన సందర్భంగా రాష్ట్రపతి హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులతో కలిసి 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. డిసెంబర్ 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు 'ప్రెసిడెంట్స్ కలర్స్' ప్రదానం చేయడం వంటి అధికారిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. తన పర్యటన ముగింపులో భాగంగా రాష్ట్ర ప్రముఖులకు ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ ఎట్ హోం కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం గుడ్ న్యూస్

ఈ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేయాలని ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా స్మార్ట్ కిచెన్ల బాధ్యతలను మహిళా సంఘాలకు అందించనుంది. ఇప్పటికే రాష్ట్రంలోని కడప, జమ్మలమడుగు వంటి ప్రాంతాల్లో స్మార్ కిచెన్లను మహిళా సంఘాలకు అప్పగించడంతో సక్సెస్ అయింది. దీంతో త్వరలో మరో 33 స్మార్ట్ కిచెన్ల బాధ్యతలను కూడా వారిని ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వంట వండటమే కాకుండా ప్యాకింగ్, సమయానికి భోజనం పంపించడం, వ్యర్థాల నిర్వహణ వంటి బాధ్యతలను మహిళలకు అప్పగించనున్నారు. అదే విధంగా ఇక నుంచి రాష్ట్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నేచురల్ ఫార్మింగ్ కూరగాయ లు పండిస్తున్నారు. వీటిని మధ్యాహ్న భోజనం పథకానికి ఈ విధంగా పండించిన కూరగాయలు మధ్యాహ్న భోజన పథకంకు సరఫరా చేయడం వల్ల వారికి ఆదాయం లభిస్తుంది. అలాగే సేంద్రీ య వ్యవసాయంపై మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇందుకు మండల సమాఖ్యలు సహాయం చేయనున్నాయి. ఆర్గానిక్ కూరగాయలు మధ్యాహ్న భోజన పథకంలో ఉప యోగించడం వల్ల పిల్లలకు పోషక విలువలు కూడా పెరగనున్నాయి. అంతేకాకుండా మహిళలకు ఉపాధి తో పాటుగా ఆదాయం సమ కూరనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహాలోనే అమలు చేసేందుకు కసరత్తు జరుగుతోంది. డ్వాక్రా సంఘాలకు దీని ద్వారా ఉపాధితో పాటుగా ఆర్దికంగా ప్రయోజనం కలగనుంది.

# మెట్రో మూడో దశ విస్తరణ

ప్రభుత్వం ఎన్ని ఫ్లైఓవర్లు, అండర్ పాస్ వంతెనలు నిర్మించినా వాహనదారుల ఇబ్బందులు మాత్రం తొలగడం లేదు. ఈ తరుణంలో సురక్షితమైన, వేగవంతమైన మెట్రో ప్రయాణం వైపు నగర ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న మెట్రో సేవలు కేవలం పరిమిత మార్గాల్లోనే ఉండటంతో నగరం నలుమూలల నుంచి మెట్రో విస్తరణ కోసం డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణ రైజింగ్ విజన్ 2047లో భాగంగా రాబోయే 22 ఏళ్లలో హైదరాబాద్ మెట్రో రైలు వ్యవస్థను ఏకంగా 400 కిలోమీటర్లకు పైగా విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా రెండో దశ విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానుండగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మూడో దశ విస్తరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.రెండో దశలో సుమారు 152.5 కిలోమీటర్ల మేర కొత్త మార్గాలు అందుబాటులోకి వస్తాయి. ఇక మిగిలిన 178.3 కిలోమీటర్లు మూడో దశలో విస్తరించనున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న ప్రాంతాలకు మెట్రో అనుసంధానం ఏర్పడుతుంది. ప్రస్తుతం సిటీ బస్సుల్లో ఒక చివర నుండి మరో చివరకు వెళ్లాలంటే ట్రాఫిక్ కారణంగా సుమారు మూడు గంటల సమయం పడుతోంది. మూడో దశ పూర్తయితే శివారు ప్రాంతాలైన మేడ్చల్, పటాన్ చెరువు, ఘటకేసర్, హయాత్ నగర్ వంటి ఏరియాల నుంచి విమానాశ్రయానికి లేదా ఐటీ కారిడార్లకు నిమిషాల వ్యవధిలోనే చేరుకోవచ్చు. ప్రస్తుతం నగరంలో 69.2 కిలోమీటర్ల మేర మెట్రో సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం నిర్దేశించుకున్న 400 కిలోమీటర్ల మైలురాయిని చేరుకోవాలంటే ఇంకా 330.8 కిలోమీటర్ల మేర పట్టాలు వేయాల్సి ఉంటుంది. అంటే 2047 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే, వచ్చే ఏడాది నుంచి ప్రతి సంవత్సరం సగటున 15 కిలోమీటర్ల మేర కొత్త మెట్రో మార్గాన్ని నిర్మించాల్సి ఉంటుంది.ఇది ఒక భారీ సవాల్ అయినప్పటికీ అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి సకాలంలో పనులు పూర్తి చేయాలని యోచిస్తున్నారు. మెట్రో మూడో దశ విస్తరణ వల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, కాలుష్యం కూడా గణనీయంగా తగ్గుతుంది. సొంత వాహనాల వాడకం తగ్గి, మెట్రో రైళ్లలో ప్రయాణించడం వల్ల ఇంధన ఆదా కూడా సాధ్యమవుతుంది. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులు, విద్యార్థులకు ఈ విస్తరణ ఎంతో ఊరటనిస్తుంది. 2047 నాటికి హైదరాబాద్ నగరం మొత్తం మెట్రో నెట్‌వర్క్‌తో అనుసంధానమై ప్రపంచ స్థాయి రవాణా సదుపాయం కలిగిన నగరంగా నిలవనుంది.

# కర్నూలు జిల్లాలో విద్యార్థిని అనుమానస్పదంగా మృతి

అమరావతి : కర్నూలు జిల్లాలో ఓ విద్యార్థిని అనుమానస్పద స్థితిలో మృతి చెందింది . జిల్లా కేంద్రంలోని అతీన ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని రాత్రి పాఠశాల హాస్టల్‌లో అచేతనంగా ఉండడం చూసిన తోటి విద్యార్థినులు హాస్టల్ వార్డెన్ కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన హాస్టల్ వార్డెన్ బాలికను హుటాహుటిన ఆస్పత్రికి తరలించాడు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించిందని వైద్యులు ధ్రువీకరించారు. బాలిక మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

# ఆర్టీసీలో టికెట్ లేకుండా ప్రయాణం

ఆర్టీసీ ఆదాయం పెరగడమే కాకుండా సామాజికంగా పెద్ద మార్పు కనిపిస్తోంది. ఆదివారం ప్రజా భవన్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ పథకం సాధించిన విజయాలను వెల్లడించారు.ప్రస్తుతం మహిళలు తమ ఆధార్ కార్డు చూపిస్తూ ప్రయాణిస్తున్నారు. అయితే ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి , కచ్చితమైన గణాంకాల కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా మహిళలు టికెట్ లేకుండా కార్డు ద్వారా ప్రయాణం చేయవచ్చు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రంలోని ప్రతి అర్హురాలైన మహిళకు ఈ స్మార్ట్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు మహాలక్ష్మి పథకం కింద సుమారు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదవ్వడం విశేషం. ఇది రవాణా రంగంలోనే ఒక అతిపెద్ద రికార్డుగా నిలిచింది.ఆర్టీసీని ఆధునీకరించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద భారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టబోతున్నారు. హైదరాబాద్ నగరానికి 2800 కొత్త విద్యుత్ బస్సులు కేటాయించగా నిజామాబాద్, వరంగల్ వంటి పట్టణాలకు మరో 100 బస్సులను కేటాయించారు. ఈ బస్సుల కోసం అవసరమైన ఛార్జింగ్ కేంద్రాలను, డిపోలను వేగంగా నిర్మించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనివల్ల ప్రయాణికులకు శబ్దం, కాలుష్యం లేని ప్రయాణం అందుబాటులోకి వస్తుంది. ఆర్టీసీ కేవలం సేవలకే పరిమితం కాకుండా.. ఆర్థికంగా కూడా కోలుకుంటోందని ప్రభుత్వం తెలిపింది. గతంలో పేరుకుపోయిన పీఎఫ్ బకాయిలను , సీసీఎస్ బకాయిలను భారీగా తగ్గించడం ద్వారా కార్మికులలో నమ్మకాన్ని పెంచారు. కేవలం ఆర్టీసీ మాత్రమే కాకుండా రజక, నాయి బ్రాహ్మణ వృత్తుల వారికి ఉచిత విద్యుత్ బిల్లులను సకాలంలో విడుదల చేయాలని, విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పుస్తకాలు, దుస్తులు అందేలా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా 100 ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ద్వారా విద్యారంగంలో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించబోతున్నారు. ఇప్పటికే మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల విడుదల ద్వారా గురుకుల విద్యార్థుల కష్టాలను కూడా ప్రభుత్వం తీర్చింది.

# చార్జీలు పెంచిన రైల్వే శాఖ

టికెట్ ధరలను రైల్వే పెంచిన సంగతి తెలిసిందే. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ ప్రయాణానికి కిలో మీటర్‌కు ఒక పైసా చొప్పున పెంచింది. తాజా పెంపుతో ప్రయాణీలపై అదనపు భారం పడనుంది. తరచుగా రైలు ప్రయాణాలు చేసేవారికి ఇది ఒకరకంగా చేదువార్తే. రైల్వే శాఖ తీసుకున్న తాజా నిర్ణయంతో ఏటా అదనంగా రూ.600 కోట్ల మేర ఆదాయం సమకూరనుంది. పెరుగుతున్న నిర్వహణ ఖర్చులను సమతుల్యం చేస్తూనే, ఎక్కువ మందికి అందుబాటు ధరలో ఉంచడమే ఈ చర్య లక్ష్యమని అధికారులు తెలిపారు. సబర్బన్, తక్కువ దూరం ప్రయాణించే రైళ్ల టిక్కెట్ ధరల్లో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. సబర్బన్ రైలు సర్వీసులు లేదా నెలవారీ పాస్‌ల ధరలు పెరగబోవని వివరించారు. అయితే, మానవవనరుల కోసం (ఉద్యోగులు, సిబ్బంది వేతనాలు, పెన్షన్లు) ఏటా పెద్ద మొత్తంలో రైల్వే శాఖ ఖర్చు చేస్తోంది. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,63,000 కోట్లు ఖర్చు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఇటీవలి సంవత్సరాలలో నిర్వహణ వ్యయాలు విపరీతంగా పెరిగాయని రైల్వేలు పేర్కొన్నాయి. మానవ వనరుల వ్యయం రూ. 1.15 లక్షల కోట్లకు పెరగగా, పెన్షన్ ఖర్చులు ఇప్పుడు రూ. 60,000 కోట్లకు చేరాయి. రైల్వే నెట్‌వర్క్ విస్తరణ, భద్రతను మెరుగుపరిచే ప్రయత్నాల కారణంగా అధిక సంఖ్యలో సిబ్బంది అవసరమయ్యారని, ఇది ఖర్చులను పెంచిందని అధికారులు తెలిపారు. మానవ వనరుల ఖర్చు పెరిగిన నేపథ్యంలోనే కార్గో లోడింగ్, టికెట్ ధరలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలో రెండో అతిపెద్ద కార్గో-రవాణా రైల్వే నెట్‌వర్క్‌గా భారతీయ రైల్వే అవతరించిందని అధికారులు చెప్పారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కారేపల్లి : మారుతున్న సామాజిక, అనారోగ్య కారణాల వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించాలని విశ్రాంత సీహెచ్‌వో రాజకుమారి అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పేరుపల్లి గ్రామంలో వారం రోజుల పాటు ఏర్పాటుచేసిన శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ పూర్వ కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు అనేక విధానాలను పాటించే వారన్నారు. ప్రతి ఆచారం వెనుక ఆరోగ్యదాయక క్రియ దాగి ఉండేదని , తాత, ముత్తాతల నుంచి వస్తున్న సంప్రదాయ పద్ధతులు క్రమ క్రమంగా కనుమరుగవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మారుతున్న ఆహారపు అలవాట్లు ,శారీరక శ్రమ లేకపోవడం, పని ఒత్తిడి వెరసి చిన్న వయసులోనే రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వెల్లడించారు. మూడు పదుల వయసులోనే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు చుట్టుముట్టడంతో గుండె, కిడ్నీ, లివర్, కంటి సంబంధిత వ్యాధులు వస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి పౌష్టికాహారంపై సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది రక్త హీనతబారిన పడుతున్నారన్నారు. 16-25 ఏళ్లలోపు యువతులు ఎక్కువగా జంక్‌ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌ను మితిమీరి ఇష్టంగా తింటూ ఆకు కూరలు, పండ్లను విస్మరిస్తున్నారని ఆరోపించారు. డైటింగ్ చేయక పోవడం, త్వరగా గర్భం దాల్చడం, ప్రసవం అయిన తర్వాత బిడ్డకు నడుమ గ్యాప్ లేకపోవడంతో యువతులు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్. విజయ కుమారి, ప్రోగ్రాం ఆఫీసర్ సుధారాణి, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బీచ్‌లో స్నానానికి వెళ్లిన ఇంజినీరింగ్ విద్యార్థి ప్రమాదవశాత్తు మృతి

అమరావతి : ఏపీలోని పలు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థితో పాటు మరో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ప్రకాశం జిల్లా కొత్తపట్నం మండలం మడనూరు బీచ్ లో ఆదివారం సెలవుదినం కావడంతో ఇద్దరు విద్యార్థులు స్నానానికి వెళ్లారు. వీరిలో ఒకరు నీట మునిగి చనిపోగా మరొకరిని స్థానిక మత్స్యకారులు కాపాడారు. మృతి చెందిన విద్యార్థి ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న హర్షగా గుర్తించారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో ఉమారామలింగేశ్వర ఆలయ పుష్కరణిలో పడి ఇద్దరు చిన్నారులు నీటమునిగి మృతి చెందారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి రాగా స్నానాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించారు.

# తల్లి వెనుక నడుస్తున్న బాలుడు.. నోటకరుచుకుని ఎత్తుకెళ్లి చంపిన చిరుత

అహ్మదాబాద్ తల్లి వెనుక నడుస్తున్న బాలుడిపై చిరుత దాడి చేసింది. నోటకరుచుకుని పొదల్లోకి ఎత్తుకెళ్లి చంపింది. ఈ సంఘటనతో గ్రామస్తులు భయాందోళన చెందారు. ఆ చిరుతను పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో ధారి పట్టణంలోని గోపాల్ గామ్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కుమారుడైన ఐదేళ్ల సాహిల్ కటారా తన తల్లి వెనుక నడిచి వెళ్తున్నాడు. కాగా, పొదల్లో దాగిన చిరుత ఆ బాలుడిపై దాడి చేసింది. నోటకరుచుకుని ఈడ్చుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన ఆ బాలుడ్ని గ్రామస్తులు గుర్తించారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ సంఘటనతో గ్రామస్తులు భయాందోళన చెందారు. ఈ నేపథ్యంలో ఆ చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు అటవీ శాఖ అధికారి ప్రతాప్ చందు తెలిపారు.

# గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి

నార్నూర్ : గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పేందోర్ దాదిరావు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం హీరాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదిగూడ మాజీ వైస్ ఎంపీపీ మర్సివానే యోగేష్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పేందోర్ సంతోష్, సర్పంచ్ రాథోడ్ కళ్యాణి, మేస్రం రాజు పటేల్, ఉప సర్పంచ్ మేస్రం దేవ్ రావ్, యూత్ అధ్యక్షుడు యాదవ్ రావ్,వాచ్మెన్ తదితరులున్నారు.

# ఖాళీ కడుపుతో

## ఈ రెండు కలిపి తీసుకుంటే..?



ఉదయాన్నే ఖాళీ కడుపుతో పాలలో నానబెట్టిన ఖర్జూరాలను తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది శక్తిని అందించడమే కాకుండా రక్తహీనత, జీర్ణ సమస్యలు, శారీరక బలహీనత వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖర్జూరం, పాలు కలిపిన ఈ మిశ్రమం సహజ ఆరోగ్య డ్రింక్ గా నిలుస్తుంది. రోజును ఆరోగ్యంగా ప్రారంభించాలనుకునే వారు ఖర్జూరాలను పాలలో నానబెట్టి తీసుకోవడం ఒక మంచి పద్ధతి. ఇది శరీరానికి కావాల్సిన శక్తిని ఇవ్వడంతో పాటు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలిగిస్తుంది. ఖర్జూరాలు సహజ చక్కెరలతో పాటు ముఖ్యమైన ఖనిజాలుగా ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియంలను కలిగి ఉండటం వల్ల ఇవి ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఐరన్ తక్కువగా ఉండే వారికి ఖర్జూరాలు మంచి సహాయకారి. ఖాళీ కడుపుతో ఖర్జూరాలను తీసుకోవడం వల్ల రక్తహీనతను తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా రక్తహీనతతో బాధపడే మహిళలు దీని వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. పాలతో కలిపి తినడం వల్ల శక్తి మరింతగా పెరుగుతుంది. దీనిలోని ప్రొటీన్లు శరీర కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. నానబెట్టిన ఖర్జూరాలు తక్కువ గాఢత ఉన్న చక్కెరలతో పాటు మంచి ఫైబర్ ను కూడా అందిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలకంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. దీనిలో ఉండే కరిగే ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఖర్జూరాలలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరంలో హానికరమైన మూలకాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో వ్యాధుల నుంచి రక్షణ కల్పించడంలో ముఖ్యమైనవి. పాలలో ఉండే ప్రొటీన్లు, కాల్షియం కూడా ఎముకల బలానికి తోడ్పడతాయి. ఈ రెండు కలిసినప్పుడు శక్తిని ఇచ్చే పవర్ కాంబినేషన్ గా మారుతాయి. ఖర్జూరాల్లో సహజ చక్కెరలు ఉన్నా.. మధుమేహం ఉన్నవారు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. వీరు తమ రోజువారీ షుగర్ లెవెల్స్ ను గమనిస్తూ పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే పాలతో తీసుకునే ముందు లాక్టోస్ ఇంటోలరెన్స్ ఉన్నవారా అనే విషయం కూడా తెలుసుకోవాలి. ఎందుకంటే కొందరి వ్యక్తులకు పాలు జీర్ణ సమస్యలు కలిగించవచ్చు.

# నిద్రించేటప్పుడు మెడ కింద

## దిండ్లు పెట్టుకునే అలవాటు ఉందా?



శరీరానికి సరైన దిండును ఎంచుకోవడం ముఖ్యం. సరైన దిండు దొరకకపోతే తలకు మద్దతు లభించదు లేదా తల క్రిందికి వంగిపోవచ్చు. దీని వలన మెడ నొప్పి, తల తిరగడం, పై అవయవాలలో నొప్పి, తిమ్మిరి కూడా సంభవించవచ్చు. మంచి నిద్ర ఎవరికి ఉండదు? మనం పడుకోగానే మన శరీరానికి ఓదార్పునివ్వడానికి మెడ కింద ఒక దిండు పెట్టుకుంటాము. చాలా మంది తమ మెడ కింద ఒకటి కంటే ఎక్కువ దిండులు పెట్టుకుంటారు. కానీ ఇలా చేయడం ప్రమాదకరం. నిద్రపోయేటప్పుడు దిండు ఎంత ముఖ్యమో, దానిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. శరీరానికి సరైన దిండును ఎంచుకోవడం ముఖ్యం. సరైన దిండు దొరకకపోతే తలకు మద్దతు లభించదు లేదా తల క్రిందికి వంగిపోవచ్చు. దీని వలన మెడ నొప్పి, తల తిరగడం, పై అవయవాలలో నొప్పి, తిమ్మిరి కూడా సంభవించవచ్చు. గర్భాశయ వెన్నెముకను నిటారుగా ఉంచడానికి దిండును ఉపయోగించడం ముఖ్యం. సరిగ్గా సరిపోని లేదా మందమైన దిండ్లు మెడ, వెన్నెముక సమస్యలను కలిగిస్తాయి. అలాగే, దుమ్ము కణాలు, అలెర్జీ కారకాలు లేదా ఫంగస్ కూడా వాటిలో పేరుకుపోవచ్చు. ఇది అలెర్జీలు, ఉబ్బసం లేదా శ్వాసకోశ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. దీనిని నివారించడానికి శరీరం సహజ ఆకృతి ప్రకారం మెడ, వెన్నెముకకు సరైన మద్దతు ఇచ్చే దిండును ఎంచుకోవడం చాలా ముఖ్యం. మెమరీ ఫోమ్, లేటెక్స్, ఫెదర్ దిండ్లు ప్రసిద్ధ ఎంపికలు. ఇవి వివిధ రకాల శరీర సమస్యలను తీరుస్తాయి. దిండును కొనుగోలు చేసే ముందు దాని సౌకర్యాన్ని పరీక్షించడం చాలా ముఖ్యం తద్వారా అది శరీరానికి అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకోవాలి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల వెన్నెముక అమరిక సరిగ్గా ఉంటుంది. అంటే, వెన్నెముక సహజంగా నిటారుగా ఉంటుంది. ఇలా నిద్రపోవడం కడుపు మీద పడుకునే వారికి మంచిది. మెడ కింద మందపాటి దిండు ఉంచినప్పుడు వెన్నెముక ఒత్తిడికి గురవుతుంది. దీనివల్ల మెడ నొప్పితో పాటు ఇతర సమస్యలు కూడా వస్తాయి. అందుకే మీరు దిండు లేకుండా నిద్రపోతే మెడ, వెన్నునొప్పి తగ్గుతుంది. దిండును తొలగించడం వల్ల మెడపై ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది. దిండు లేకుండా నిద్రపోవడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. మీరు మీ శరీరాన్ని వంచి నిద్రపోయి, దిండును ఉపయోగించకపోతే అప్పుడు సమస్య ఉండవచ్చు. మీకు ఒత్తిడి అనిపించవచ్చు. తల వెన్నెముకకు అనుగుణంగా ఉంచడానికి మద్దతు అవసరం. మద్దతు లేకపోవడం వల్ల మెడ, భుజాలలో దృఢత్వం లేదా నొప్పి వస్తుంది. దీని కారణంగా, ఒక వ్యక్తి భుజాలు, మెడలో తీవ్రమైన నొప్పితో మేల్కొనవలసి రావచ్చు.

# ఈ ఒక్క విటమిన్‌తో

# ఆడవారిలో గుండెపోటుకు చెక్..?



ఆకుకూరలు, క్యాబేజీ రకం కూరగాయలు వృద్ధ మహిళల గుండె ఆరోగ్యానికి గణనీయంగా తోడ్పడతాయని కొత్త అధ్యయనం వెల్లడించింది. ఎడిత్ కోవాన్ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా, డేనిష్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ పరిశోధన స్పినిచ్, కాలే, బ్రోకలీ వంటి కూరగాయల ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. మహిళల్లో గుండెపోటుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, పోషకాహార లోపం ఒక ముఖ్యమైన అంశం. ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు తక్కువగా ఉండటం, అలాగే చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలు అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో మంట, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరుగుతాయి. ఇవి గుండె జబ్బులకు దారితీసే కారకాలు. ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత మహిళల్లో హార్మోన్ల మార్పుల వల్ల గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది, కాబట్టి ఈ దశలో సరైన పోషకాహారం మరింత అవసరం. సమతుల్య, పోషకాలు నిండిన ఆహారం తీసుకోవడం ద్వారా గుండెపోటు ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఆకుకూరలు, క్యాబేజీ రకం కూరగాయలు వృద్ధ మహిళల గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఎడిత్ కోవాన్ విశ్వవిద్యాలయ అధ్యయనం ఈ విషయం వెల్లడించింది. విటమిన్ ఖ1 గుండె జబ్బులు నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చడం మేలు. ఈ కూరగాయల్లో విటమిన్ ఖ1 పుష్కలంగా ఉంటుంది. ఇది అథెరోస్క్లెరోటిక్ వాస్కులర్ డిసీజ్‌ల నివారణకు సహాయపడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. గుండెపోటు, స్ట్రోక్‌ల వల్ల ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ఘాూంణం ప్రధాన కారణాలు. ఈ అధ్యయనంలో 1,436 మంది వృద్ధ మహిళలు పాల్గొన్నారు. విటమిన్ ఖ1 అధికంగా తీసుకోవడం ఘాూంణం ప్రమాదాన్ని తగ్గిస్తుందని ఫలితాలు సూచించాయి. మెడలోని రక్త నాళాల మందాన్ని కూడా తగ్గించవచ్చుని, ఇది అథెరోస్క్లెరోసిస్ సూచన అని తెలిపారు. ప్రతి రోజు సుమారు ఒకటిన్నర కప్పుల ఆకుకూరలు, క్యాబేజీ రకం కూరగాయలు తీసుకోవడం ద్వారా విటమిన్ ఖ1 మోతాదు పెంచుకోవచ్చు. దీని ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. విటమిన్ ఖ1 30% అధికంగా తీసుకున్న మహిళలు ఘాూంణం ప్రమాదాన్ని దీర్ఘకాలికంగా తక్కువగా కలిగి ఉన్నారని అధ్యయనం కనుగొంది. ప్రత్యేక పోషకాహార అవసరాలు ఉన్న కమ్యూనిటీల కోసం, ఉదాహరణకు వృద్ధుల సంరక్షణ కేంద్రాల్లో నివసించే వారికి, విటమిన్ ఖ1 అధికంగా ఉన్న కొత్త ఆహారాలను సృష్టించే పనిలో పరిశోధన బృందం నిమగ్నమై ఉంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూరగాయలు ఎంత ముఖ్యమో ఈ అధ్యయనం స్పష్టం చేసింది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవాలి.

# చిక్కుల్లో మహిళల ఊపిరి..

## పురుషుల కంటే ఎక్కువ మరణాలు!



దేశంలో పురుషులకు మాత్రమే తక్షణ వైద్య సహాయం అందుతోంది. మహిళలకు వస్తున్న ఊపిరితిత్తుల వ్యాధులను పట్టించుకోవట్లేదు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (సీఓపీడీ) విషయంలో ఈ నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుంది. 40 ఏళ్లు దాటిన మహిళల్లో ఈ వ్యాధి విస్తృతి గణనీయంగా పెరిగినట్లు తాజాగా ఓ సమీక్షా పరిశోధన వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు ఈ ముప్పు మరింత అధికంగా ఉంది. సకాలంలో గుర్తించకపోవడం, సరైన చికిత్స అందకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయి. భారతదేశంలో మహిళల్లో దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (సీఓపీడీ) తరచుగా పట్టించుకోని సమస్యగా మిగిలింది. పురుషులకు మాత్రమే తక్షణ వైద్య సహాయం అందుతోందని నిపుణులు చెబుతారు. పల్మనరీ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాలు నిర్వహించిన సమీక్షా పరిశోధన ఈ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. 40 ఏళ్లు దాటిన మహిళల్లో సీఓపీడీ విస్తృతిలో గణనీయ తేడాలు కనపడ్డాయి. ఈ అధ్యయనం మైసూర్ జిల్లాలో 2006-2010 మధ్య జరిగిన పరిశోధనలు, ఒడిశాలో 2013-14లో, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడులో 2007లో జరిగిన సంబంధిత అధ్యయనాలను పరిశీలించింది. సుమారు 16.3 శాతం మహిళల్లో సీఓపీడీ ఉన్నట్లు తేలింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధి మరింత ప్రబలంగా ఉంది. అనేక పరిశోధనలను విశ్లేషించగా, ప్రపంచవ్యాప్తంగా సీఓపీడీ విస్తృతిలో అసమానతలు స్పష్టంగా కనపడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులకు ఈ వ్యాధి తీవ్రంగా సోకుతుంది. బయోమాస్ ఇంధనాలతో వంట చేసే మహిళలు, పొగతాగని వారు కూడా దీర్ఘకాలిక బ్రోన్కైటిస్, వాయుప్రసరణ సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువ. సెకండరీ పొగ, పొగాకు వాడకం, తక్కువ బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), విద్య, అవగాహన లేకపోవడం సీఓపీడీకి ఇతర ప్రమాద కారకాలు. సీఓపీడీని మహిళల్లో సాధారణ దగ్గుగా తేలికగా తీసుకుంటారు. శ్వాసకోశ వైఫల్యం వచ్చాక లేదా పరిస్థితి తీవ్రంగా మారిన తర్వాతే మహిళలు డాక్టర్ దగ్గరకు వెళ్తారు. దక్షిణ కన్నడలోని కటీల్ ప్రాంతంలో మహిళల్లో సీఓపీడీకి కారణాలపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. భారతదేశంలో సీఓపీడీకి ముందస్తు చర్యలు లేకపోవడం వ్యాధి నిర్ధారణలో ఆలస్యం కలిగిస్తుంది. పరిశోధనలో తేలిన అంశం ఏమిటంటే, పొగ తక్కువ తాగినా, పురుషుల కంటే మహిళల్లో మరణాల రేటు ఎక్కువ. వారికి లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. మహిళల్లో వాయుమార్గ వ్యాధి తక్కువ, హార్మోన్ల ప్రభావం తక్కువగా ఉంటుంది. సీఓపీడీ వ్యక్తమయ్యే తీరులో లింగ భేదాలను ఇది సూచిస్తుంది.

## మంగళవారం హనుమంతుడికి

# పూజ చేస్తున్నారా.?



మంగళవారం హనుమంతుడికి చేసే పూజను మెరుగుపరచడానికి, స్వచ్ఛతపై దృష్టి పెట్టండి. నిర్దిష్ట వస్తువులను సమర్పించండి. హనుమాన్ చాలీసా వంటి ప్రార్థనలను పఠించండి. ఉపవాసం ఉండటం, ఎరుపు లేదా కుంకుమ రంగు ధరించడం. కొన్ని ఆహార పదార్థాలను నివారించడం కూడా శుభప్రదం. మరి మంగళవారం హనుమంతుడి పూజ విషయంలో తీసుకోవలసిన నియమాలు ఏంటి.? పరిశుభ్రత, స్వచ్ఛత, దుస్తుల నియమావళి: మీ పూజ కోసం పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించండి. ప్రారంభించే ముందు స్నానం చేయండి. మీ మనస్సు ఏకాగ్రతతో పరధ్యానం లేకుండా చూసుకోండి.

పూజ సమయంలో ఎరుపు లేదా కుంకుమ రంగు దుస్తులు ధరించండి. ఎందుకంటే ఇవి మంగళవారం పూజకు శుభప్రదంగా భావిస్తారు. నైవేద్యాలు, పారాయణం: హనుమంతుడికి సింధూరం, మల్లె నూనె, ఎర్రటి పువ్వులు, లడ్డూలు, బెల్లం సమర్పించండి. హనుమాన్ చాలీసా పారాయణం చేసి భక్తితో "రామ్ నామం" జపించండి. మంగళ్వార్ వ్రత కథ చదవడం లేదా వినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉపవాసం, మంత్రం: మంగళవారం నాడు ఉప్పు, ధాన్యాలు తినకుండా ఉపవాసం ఉండటం ఒక సాధారణ ఆచారం. సాయంత్రం వేళ పండ్లు, పాలు, సాబుదాన వంటి వ్రత-స్నేహపూర్వక ఆహారంతో మీరు ఉపవాసాన్ని విరమించవచ్చు. "ఓం హనుమతే నమః" లేదా "ఓం క్రం క్రీం క్రౌం సః భౌమే నమః" అనే మంత్రాన్ని జపించడం మంగళవారం పూజకు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. వీటిని నివారించండి: సాధారణంగా మంగళవారం నాడు మాంసం, మద్యం తినకుండా ఉండటం మంచిది. అదనంగా, ఈ రోజున జుట్టు లేదా గోళ్లను కత్తిరించడం మానుకోండి. ఇలా చేయడం అశుభంగా పరిగణిస్తారు. మహిళలకు ప్రత్యేక పరిగణనలు: మహిళలు హనుమంతుడికి చోళ (పవిత్ర నూనె ఆధారిత నైవేద్యం) సమర్పించకూడదు. వారు విగ్రహాన్ని చరణామృతం (విగ్రహాలను స్నానం చేయడానికి ఉపయోగించే పవిత్ర జలం)తో స్నానం చేయకూడదు. కోతులకు ఆహారం పెట్టడం: ముఖ్యంగా మంగళవారం నాడు కోతులకు ఆహారం పెట్టడం వల్ల హనుమంతుడి ఆశీస్సులు

# ఉదయం నిద్ర లేవగానే ఈ పనులు చేయకండి..!



ఉదయం లేవగానే అద్దంలో చూసుకోవడం, ఆగిపోయిన గడియారం చూడటం, క్రూరమైన జంతువుల చిత్రాలు చూడటం, శుభ్రం చేయని పాత్రలు చూడటం, నీడ చూడటం వంటివి అశుభకరమని నమ్ముతారు. ఇవి రోజంతా మనసులో ఆందోళన, భయం, ప్రతికూలతలను పెంచుతాయని పలు నమ్మకాలు చెబుతున్నాయి. అద్దంలో చూసుకోవడం: మనలో చాలా మందికి ఉదయం మంచం దిగిన వెంటనే అద్దంలో చూసుకోవడం అలవాటు. కానీ శాస్త్రాల ప్రకారం.. మనం లేచిన వెంటనే అద్దంలో మన ముఖం చూసుకోవకూడదు. ఈ అలవాటు మన జీవితంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అంటారు. ఆగిపోయిన గడియారం: ఉదయం నిద్రలేవగానే ఆగిపోయిన గడియారాన్ని చూడటం అశుభమని భావిస్తారు. ఆగిపోయిన గడియారాన్ని చూడటం వల్ల చేయవలసిన పనిలో అడ్డంకులు ఏర్పడటమే కాకుండా, జీవితంలో కొన్ని సమస్యలను కూడా కలిగిస్తాయి. క్రూర జంతువుల చిత్రాలు: ఉదయం నిద్రలేచిన వెంటనే పులులు, సింహాలు మొదలైన క్రూర జంతువుల చిత్రాలను చూడకూడదు. ఎందుకంటే ఇది రోజంతా మనస్సులో ఏదో ఒక విషయం గురించి ఆందోళనను, గందరగోళాన్ని సృష్టిస్తుంది. అలాంటి చిత్రాలు సంఘర్షణ, పోరాటాలను సూచిస్తాయని చెబుతారు. కాబట్టి మీ గదిలో జంతువుల చిత్రాలను ఉంచడం అశుభకరం. ఎంగిలి పాత్రలు: ఉదయం నిద్ర లేవగానే వంటగదిలో శుభ్రం చేయని ఎంగిలి పాత్రలు చూడటం కూడా అశుభమని భావిస్తారు. ఇది ఇంట్లోకి ప్రతికూల శక్తిని, పేదరికాన్ని తీసుకువస్తుందని కూడా నమ్ముతారు. అందుకే రాత్రిపూట పాత్రలను శుభ్రం చేయాలని అంటారు. నీడ: ఉదయం నిద్ర లేవగానే మీ స్వంత నీడను లేదా ఇతరుల నీడను చూడటం మానుకోవాలి, ఎందుకంటే నీడను చూడటం వల్ల దురదృష్టం వస్తుంది. నీడను చూడటం వల్ల ఆ వ్యక్తిలో భయం, ఒత్తిడి, గందరగోళం పెరుగుతాయని అంటారు. అందుకే మీరు సూర్యోదయానికి ముందే మేల్కొనాలి.

## మృతుని కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ

**- ప్రగాఢ సంతాపం**



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు మంతె సందీప్ తండ్రి "మంతె కనుకయ్య" మృతి చెందగా,వారి స్వగ్రామమైన బెజ్జంకి మండలం, కల్లెపల్లి గ్రామంలో ఆదివారం వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. వారి వెంట బండి రాజు, రవి, శ్రీనివాస్, నర్సయ్య, పులి శ్రీనివాస్, లింగయ్య తదితరులు ఉన్నారు.

## కేసులకు రాజీతో శాశ్వత పరిష్కారం



**- సీనియర్ సివిల్ జడ్జి : అజయ్ కుమార్ జాదవ్**

వేములవాడ (ప్రశ్న న్యూస్) లోక్ అదాలత్‌లే ద్వారా రాజీ కుదిరితే తక్కువ సమయంలో న్యాయం లభిస్తుందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు.జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఆదివారం వేములవాడ కోర్టులో పరస్పర అంగీకారంతో రాజీ కుదిరిన కేసులను ఆయన పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడే పరిస్థితిని లోక్ అదాలత్‌లు నివారిస్తాయని, రాజీ మార్గం ద్వారా సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని తెలిపారు. పరస్పర అవగాహనతో సమస్యలకు ముగింపు పలికితే శాంతియుత జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్-జూనియర్ సివిల్ కోర్టుల ఏపీపీలు అవధూత రజనీకాంత్, పెద్ది విక్రాంత్, లోక్ అదాలత్ సభ్యులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్‌తో పాటు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షులుగా మహేశ్వర్‌రేడ్డి ఏకగ్రీవం

**- మండల అభివృద్దే లక్ష్యంగా ఫోరం ఏర్పాటు**
**- గ్రామాల సంక్షేమం, అభివృద్ధి దిశగా సమిష్టిగా కృషి చేస్తాం**
**- సర్పంచుల సమస్యలు పరిష్కరిస్తా**
**- మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు**
**- భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి స్పష్టం**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలో ఇటీవల జరిగిన రెండవ సాధారణ సర్పంచ్ ఎన్నికల అనంతరం, నూతనంగా ఎన్నికైన సర్పంచులతో మండల అభివృద్దే ధ్యేయంగా సర్పంచుల ఫోరం ఏర్పాటైంది. ఫోరం అధ్యక్షులుగా భీంరెడ్డి మహేశ్వర్‌రేడ్డి (మర్లపేట సర్పంచ్)ని సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం ఉపాధ్యక్షులుగా బోయినిపల్లి సర్పంచ్ నల్లమోహన్, తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ లను ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా కౌడగాని వెంకటేష్ (రత్నంపేట సర్పంచ్), సహాయ కార్యదర్శిగా కట్ట గోవర్ధన్ (మాన్వాడ సర్పంచ్), కోశాధికారిగా జంగం అంజయ్య (దుంద్రపల్లి సర్పంచ్) ను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా కొప్పుల లావణ్య, సుద్దాల మధు, ఇల్లందుల రాజేశం, చింతలపల్లి కవిత, ఇరువాలా సంధ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్వర్‌రేడ్డి మాట్లాడుతూ, "మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. సర్పంచుల సమస్యలను ఏకతాటిపై నిలబడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాం. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టి, మండలాన్ని ఆదర్శంగా నిలబెట్టేందుకు ఫోరం తరఫున నిరంతరం పని చేస్తాం" అని అన్నారు.అలాగే అన్ని గ్రామాల సర్పంచులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి సర్పంచ్‌కు ఫోరం అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## గ్రామ పాలనకు శ్రీకారంరా నీలోజిపల్లి సర్పంచ్,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారరా తొలి సమావేశం



**- గ్రామ ప్రజలు అధికసంఖ్యలో హాజరు కావాలి**
**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్ విజ్ఞప్తి**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ పంచాయితీ 2వ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం, అలాగే గ్రామ పంచాయితీ తొలి సమావేశం నేడు సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు భారత

# మహాత్మా గాంధీ పేరు తొలగించి ఉపాధి చట్టం ఉసురు తీయొద్దు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**





మేడ్చల్( ప్రశ్న న్యూస్)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ( ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ) పేరును మార్చాలన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్, మాట్లాడుతూ గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదు,దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని మండిపడ్డారు.ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం,బకాయిలు పెంచడం,పనిదినాల్లో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును బలహీనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం,ఇప్పుడు రాజకీయ ద్వేషంతో మహాత్మా గాంధీ పేరు కూడా తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.యూపీఏ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ,యూపీఏ చైర్‌పేర్సన్ సోనియా గాంధీ, సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని,నిరుపేద కుటుంబాలకు జీవనాధారం కలిగిందని పేర్కొన్నారు ఈ రోజు మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే గ్రామీణ భారతానికే అవమానమని,ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండిపడ్డారు

ఈ నిరసన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కుత్బుల్లాపూర్,ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌లు కోలన్ హనుమంత్ రెడ్డి,మందమల్ల పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు భూపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ గారు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, సేవాదళ్ అధ్యక్షులు షఫీఉద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్,మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ, ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవళ్ళి విఘ్నేష్వర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్,జంగా హరికృష్ణ యాదవ్,మర్రి నర్సింహ్మా రెడ్డి,పాలకుర్తి రాఘవేందర్ గౌడ్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ సర్పంచ్లు గరిశల సురేందర్ ముదిరాజ్, సంజీవరావు,మేడ్చల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చెవిటి ప్రేమలత, ప్రధాన కార్యదర్శి గౌర్ల మల్లీశ్వరి, వినోద, రేణుక, మమత, రేణుక, తుడుం యాదయ్య, గోమారం బాల్ రెడ్డి, నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ), కనకాల శివ కుమార్ బిపిటి రాజు, నడికొప్పు రంజిత్ ముదిరాజ్, రేగు సాయి కిరణ్ కురుమ, సల్ల వెంకటేష్ యాదవ్, సద్ది ప్రకాష్ రెడ్డి, వేముల రంజిత్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్, సంజీవరావు, ధాత్రిక లింగం వంజరి గణేష్, రామకృష్ణ, ప్రవీణ్, నర్సింగ్ రావు, పత్తి శంకర్,టైలర్ రాజు గౌడ్, గణేష్, చెవిటి అవినాష్, వెంకటేష్, రాజబొల్లారం పాష, నాగేష్ గౌడ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల ఏ & బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులు, మాజీ మేయర్లు ,మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ సెల్,బీసీ సెల్, మైనారిటీ,ఎస్టీ సెల్, సేవాదళ్ విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు ,పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

## అన్నమయ్య సంకీర్తనల కార్యక్రమంలో అలరించిన చిన్నారులు





బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) గత శనివారం నాడు సుందరయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనల కార్యక్రమంలో బడంగ్ పేట్ పరిధి లోని శ్రీసాయి బాలాజీ హోమ్స్ పేస్-2 కాలనీకి చెందిన చిన్నారులు తమలోని నైపున్యాన్ని ప్రదర్శించి పాడిన పాటలతో ఆహుతులను అలరించారు ఈ కారక్రమానికి ముఖ్య అథితులుగా పాల్గోన్న ప్రముఖ సినీ నటుడు పృధ్వీ రాజ్, ప్రముఖ సంగీత విద్వాంసురాలు, కూచిపూడి నృత్య కళాకారిణి అపర్ణ చిన్నారులను అభినందించి బహుమతి ప్రధానం చేశారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కొంగోడు సర్పంచ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన కొంగోడ్ సర్పంచ్ దొబ్బగల్ల స్వామి ఆదివారం నర్సాపూర్ లో కాంగ్రెస్ తీర్థంపుచుకున్నాడు. నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృధి కోసం పార్టీలో చేరానని తెలిపారు వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ చంద్ర శేఖర్ రెడ్డి సర్పంచ్ శేఖర్ మన్నె శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే ఉత్తమ పరిష్కారం న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి సూచనలు

**- మధ్యవర్తింపుతో కాలయాపనకు చెక్ సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు వ్యాఖ్యలు**



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) లోక్ అదాలత్‌లు, మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందుతుందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు తెలిపారు. ఆదివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో



ఆయన పాల్గొని మాట్లాడుతూ న్యాయస్థానాల్లో కేసులు దీర్ఘకాలం నడవడం వల్ల కాలయాపన తప్ప ఫలితం ఉండదని, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో రాజీమార్గాన్ని ఎంచుకుంటే సమన్యాయం సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా పిల్లలు ఉన్న దంపతులు విడాకులకంటే కలిసుండే దిశగా ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఏపీపి జి. ప్రణయ్, ఎజిపి హఫీజ్, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు కిరణ్ కుమార్, అనిల్, రాజు, లోక్ అదాలత్ సభ్యులు వద్దేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, జిల్లా వెంకటేశ్వర్లు, కోటగిరి వెంకట స్వామి, మీడియేషన్ కో-ఆర్డినేటర్లు ఒజ్జల శ్రీనివాస్, బక్కూరి రమేష్‌తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.ఒకే రోజులో 342 కేసులకు పరిష్కారం ఆదివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో మొత్తం 342 కేసులు రాజీ ద్వారా ముగిశాయని న్యాయమూర్తులు తెలిపారు.

సీనియర్ సివిల్ కోర్టు: 12 కేసులు,జూనియర్ సివిల్ కోర్టు: 273 కేసులు కోరుట్ల జూనియర్ కోర్టు: 57 కేసులు,అలాగే, పులి దివాకర్-పులి త్రివేణి (హెచ్.ఎం.ఓ.పి. నం. 73/2025), నాగుల గణేష్-నాగుల కీర్తన (సిసి నం. 156/2024) దంపతులను న్యాయమూర్తులు స్వయంగా కౌన్సిలింగ్ చేసి కలిపారు. పూలమాలలతో మళ్లీ ఒకటైన రెండు జంటలు తమ కేసులను ఉప సంహరించుకోవడం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మొఘల్ లను ఎదిరించిన వీరుడు శివాజీ

**విగ్రహ దాత ప్రవీణ్ కుమార్**

**ఎనగండ్ల లో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ**



కొల్హారం (ప్రజా ప్రశ్న) గెరిల్లా యుద్ధతంత్రంలో ప్రసిద్ధి చెందిన మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొన్న యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని విగ్రహ దాత వద్ద ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో శివాజీ విగ్రహ నిర్మాణానికి పురోహితులు ప్రసన్న కుమార్ వేదమంత్రముల మధ్య భూమిపూజ జరిగింది. ఈ సందర్భంగా విగ్రహ దాత వద్ద ప్రవీణ్ కుమార్ (అయ్యప్ప ఎంటర్ప్రైజెస్) మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ (1630–1680) గొప్ప మరాఠా యోధుడు, వ్యూహకర్త మరియు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, బీజాపూర్ సుల్తానేట్ను ఎదిరించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారని ఆయన ధైర్యం, సైనిక నైపుణ్యం, లౌకిక పాలన, మత సహనం మరియు బలమైన ప్రభుత్వ వ్యవస్థకు ప్రసిద్ధి చెందారు, 1674లో రాయగఢ్ ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్నారు. తల్లిదండ్రులు తల్లి జీజాబాయి, తండ్రి షాజీ భోంస్లే లకు1630 లో ఫిబ్రవరి 19న శివనేరి కోటలో జన్మించారు.విద్యాభ్యాసం: తల్లి జీజాబాయి, సంరక్షకుడు దాదోజీ కొండదేవ్ పర్యవేక్షణలో శిక్షణ పొంది, రామాయణం, మహాభారతాల నుండి స్ఫూర్తి పొందారు, యుద్ధ విద్యలు నేర్చుకున్నారు. బీజాపూర్ సుల్తానేట్ నుండి స్వతంత్ర మరాఠా రాజ్యాన్ని స్థాపించారు.1674లో రాయగఢ్ కోటలో పట్టాభిషేకం జరిగింది. మత సహనం, మహిళల పట్ల గౌరవం, బలమైన ప్రభుత్వ వ్యవస్థను స్థాపించారు. ఏప్రిల్ 3, 1680న రాయగఢ్ కోటలో తీవ్ర జ్వరంతో మరణించారు. శివాజీ మహారాజ్ ధైర్యం, దార్శనికత, నాయకత్వ లక్షణాలకు నిదర్శనంగా నిలిచారు, మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించారని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ,కె ప్రజాపతి , కె శ్రీధర్ గౌడ్ ,జి నాగశైలం , కె సంతోష్ కుమార్ , వి మహేష్ యాదవ్ తో పాటు గ్రామ పెద్దలు, యువకులు ,ప్రజలు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన



**నాచారం(ప్రశ్న న్యూస్)** నాచారం లో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం లో నిర్వహించిన వైద్య శిబిరం లో సత్య సాయి బాబా సేవ సమితి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం తో దాదాపు 250 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడమే కాకుండా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల అందచేశారు. ఉచితంగా వైద్యం, మందులు మరియు కంటి అద్దాలు అందించడంపై స్థానికంగా ఉన్న పేద ప్రజలు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం అధ్యక్షుడు బండల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు సింగిరికొండ నరసింహ, ప్రధాన కార్యదర్శి బగ్గారపు రమేష్, కోశాధికారి ఎగిన భాస్కర్, ఉపాధ్యక్షుడు గౌరి శెట్టి నరేందర్, సలహాదారులు జూలూరి శ్రీనివాస్, ఏం.రమేష్, జాయింట్ సెక్రటరీ గుండా మహేశ్వమూర్తి,మీడియా కోఆర్డినేటర్ ఆకుతోటి హరిష్ శ్రీ, కార్యవర్గ సభ్యులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రేమ్ కుమార్, సాయి బాబా, శ్రీశైలం, డా. రాజేంద్ర ప్రసాద్, డా. ఉపేందర్ తదితరులు పాల్గన్నారు

# విశ్వకర్మ వఅత్తుల పరిరక్షణకు ఉద్యమం

- జనవరి 4న ఉమ్మడి వరంగల్‌లో రాష్ట్రస్థాయి సమావేశం
- రెడీమేడ్ దెబ్బకు చేతివఅత్తులు నిర్వీర్యం - విశ్వకర్మల ఆవేదన
- విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పాములపర్తి వేణు గోపాలచారి



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లాధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ వఅత్తుల పరిరక్షణ కోసం త్వరలో తెలంగాణ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు వేణుగోపాల చారి ఆదివారం ప్రకటించారు. రెడీమేడ్ ఉత్పత్తులు, కార్పొరేట్ కంపెనీల ప్రభావంతో సంప్రదాయ చేతి వఅత్తులు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లాయని, దీని వల్ల విశ్వకర్మలు వఅత్తులు కోల్పోయి ఆత్మహత్యలు, ఆకలి చావుల వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వకర్మ వఅత్తిబంధు పథకాన్ని అమలు చేయాలని, విశ్వకర్మ వఅత్తి కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వెంటనే విశ్వకర్మ కార్పొరేషన్ ప్రకటించి పాలకమండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ కులాల్లో విశ్వకర్మలను చిన్నచూపు చూడడం దారుణమని, ఈ అన్యాయాలపై పోరాటం తప్పదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జనవరి 4, 2026 (ఆదివారం) న ఉమ్మడి వరంగల్ గడ్డపై రాష్ట్రస్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై భవిష్యత్తు కార్యచరణను ప్రకటించనున్నారు.కరీంనగర్ జిల్లాలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి అధ్యక్షతన కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, జిల్లా గౌరవ సలహాదారు ఉరుమల్లవిశ్వం,జిల్లా కోశాధికారి ఇమ్మడోజు భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవున్ల సంతోష్ చారి, రాష్ట్ర కమిటీ నాయకులు రామచందర్, ఉపాధ్యక్షులు చెల్లోజు రాజు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చంద్రగిరి గోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శఅంగారపు వెంకటేశ్వర్లు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భీమన్న చారి, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాటూరీ రమేష్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భీమోజి సురేందర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సానంగారి శ్రీనివాస్, తదితర జిల్లా-మండల నాయకులు పాల్గన్నారు.అలాగే మహిళా విభాగం, మండల కమిటీల ప్రతినిధులు, బీసీ నాయకులు, విశ్వకర్మీయులు అధిక సంఖ్యలో పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విశ్వకర్మ వఅత్తుల పరిరక్షణే లక్ష్యంగా ఉద్యమ కార్యాచరణను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.

# గాంధీ దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోకూడదు



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చినందుకు నిరసనగా ఈరోజు ఏఐసీసీ పిలుపు మరియు పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గాంధీ విగ్రహం ముందు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెబ్బిన్ హంధాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహేర్ బిన్ హందాన్ డాక్టర్ మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కల్పించాలని 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని, దీని ద్వారా ఎంతో మందికి పని దొరికిందని, ఉపాధి హామీ పథకం ద్వారా అనేక తండాల్లో గ్రామాల్లో 40% అభివృద్ధి పనులు జరిగాయని, మోడీ రద్దు చేసిన ఉపాధి హామీ పథకం లాగానే మహాత్మా గాంధీ ఫోటో ఉన్న పది రూపాయల నుండి 500 రూపాయల నోట్లను రద్దు చేసి చూపించాలని, మహాత్మా గాంధీ శాంతియుతంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వ్యక్తి అని బిజెపి కోసం ప్రాణాలు అర్పించిన గాంధీని కాకుండా గాడ్సేను దేవుడుగా పూజిస్తున్నారని ,జాతీయ జెండాను స్వాతంత్రం వచ్చినంక కూడా అంగీకరించని ఆర్ఎస్ఎస్ బాబాజాలాలు ఉన్న బిజెపి దేశానికే ప్రమాదం అని, బిజెపి ఎల్లప్పుడు మతం పేరుతో దేశం విభజించే ప్రయత్నం మాత్రమే చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) 2005 ఆగస్టు 23న చట్టంగా ఆమోదించబడి, 2006 ఫిబ్రవరి 2 నుండి అమలులోకి వచ్చిందనీ, గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 100 రోజుల ఉపాధిని హామీ ఇస్తుందనీ ఆయన అన్నారు.కానీ ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ఎమ్ జి ఎన్ ఆర్ ఇ జి ఏ స్థానంలో 'వికసిత్ భారత్–గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్' (%ఎదీ–+ =ూవీ–+%) అనే కొత్త పథకం తెచ్చి పేద ప్రజల కడుపు కొడుతుంది అని అన్నారు. ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ అంశాలకు గాంధీ పేరు వింటేనే భయం మొదలవుతుంది అని, భారత స్వాతంత్ర పోరాటంలో గాంధీ కీలకపాత్ర పోషించడం జరిగిందని, గాంధీ పేరును దేశంలో రూపుమాపడానికి బీజేపీ ఎన్నో కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకం పేరు మార్చి దాన్ని విధానాలను మార్చే ప్రయత్నం చేస్తుందని, కానీ ఈ దేశానికి గాంధీ చేసిన సేవలు ఎన్నటికీ దేశ ప్రజలు మరువలేరు అని, దేశ ప్రజల గుండెల్లో గాంధీ పేరు ఎన్నటికి చిరస్థాయిలో నిలచిపోతుందని నగేష్ రెడ్డి అన్నారు. ఇప్పటికే బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తుందని, దానికి బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పాలని ఆలోచనతో రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించి కచ్చితంగా రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామని, బిజెపి ఎన్ని కుట్రలు చేసినా దేశంలో గాంధీ పేరును రూపుమాపలేరు అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ, ఆనాటి గాంధి గ్రామస్వరాజ్యాన్ని స్ఫూర్తిలో నుండి వచ్చిందే ఎమ్ఎన్ ఆర్ఇజిఏ (మహాత్మాగాంధి నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్) 2, ఫిబ్రవరి 2006, న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ , సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి , యూపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ , ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న కొప్పుల రాజు అనంతపూర్ లో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రజల లోపల ఎంత పెద్ద మార్పు తీసుకొచ్చిందని, శ్రామిక వర్గాలు, భూమి లేని పేదలకు, మహిళల్లో ప్రాముఖ్యతకు దోహదపడింది చెప్పారు.ఇప్పటి బీజేపీ సర్కార్ పేరు మార్చే ప్రక్రియలో వారు తెచ్చిన పాలసీ ఎమ్ఎన్ ఆర్ఇజిఏ విషయంలో తూట్లు పొడిచేలాగా ఉందని. వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గార్ ఆండ్ అజీవిక మిషన్ గ్యారంటీ బిల్ తేవడం జరిగిందని చెప్పారు.ఎమ్ఎన్ ఆర్ఇజిఏ ని జిఆర్ఏఎమ్ జి మధ్య తేడా చుస్తే గత 2 దశాబ్దాలుగా 100 రోజుల పని కల్పించడం ద్వారా మహిళలు, శ్రామికులు, భూమి లేని వ్యవసాయ కూలీలు ఆర్థికాభివృద్ధి చెందడం జరిగింది. తద్వారా ఆస్తుల సృష్టీకరణ జరిగింది. వ్యవసాయ సుస్థిరతకు, కూలీలకు ఆదాయ వనరులను సమకూర్చుకోవడం ఎమ్ఎన్ ఆర్ఇజిఏ తోడ్పడినది. భూమి లేని పేదలకు ఇదొక ఆసరాగా ఉన్నది, ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో ఈ పథకంలో నీటి నిలువ నిర్మాణాలు, సాగునీటి కాటకాలు, చెక్ డ్యామ్ లు, నేల సంరక్షణ పనులు, గ్రామీణ రహదారులు, తోటలు, వ్యవసాయ పనులు పునరుద్ధించడం మొదలైన వాటిని పని చేయించడం జరిగింది. ఇందులో మహిళలు ఎక్కువగా పాల్గొని మగవారితో సమానంగా వేతనం పొందేవారని పేర్కొన్నారు. ఉపాది హామీ పథకములో 100% కేంద్రప్రభుత్వం నిధులు విడుదల చేసేవని, కానీ బీజేపీ తెచ్చిన గ్రామీణ బిల్ లో 60% కేంద్ర ప్రభుత్వం, 40% రాష్ట్ర ప్రభుత్వాల నిష్పత్తిలో విభజించడం ద్వారా బిల్ ను పక్క దారి పట్టించేలాగా ఉందని చెప్పారు. ఇప్పటికే అరకొర నిధులకే ఆపసోపాలు పడుతున్న రాష్ట్రాలు 40% అదనపు భారాన్ని మోసే స్థితిలో ఎంతవరకు ఉన్నాయో గమనించవలసిన విషయం అన్నారు. తద్వారా బిల్లులు చెల్లించే ప్రక్రియ ఆలస్యం కావచ్చు, అలాగే పనిదినాల కల్పనలో కోతలకు గురికావచ్చు, నిరుపేదలకు ఇబ్బంది కావడంవలన వారు వేరే ప్రత్యామ్నాయాలకోసం వెళ్లే క్రమంలో ఇందునుండి వారు మినహాయింపు అయ్యే అవకాశాలే ఎక్కువని పేర్కొన్నారు. స్పష్టంగా చెప్పాలంటే ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకే గ్రామీణ బిల్ ఉంది. డిజిటల్ ఏఐ పద్ధతి ద్వారా ఎంతవరకు భద్రత కలిగి ఉంటుందో చూడాలన్నారు. కొత్త విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా 100 రోజుల పనిదినాలను 125 కు పెంచాం అంటున్నారు, 2024 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 150 రోజుల పనిదినాలు కల్పిస్తాం అని చెప్పడం జరిగిందని అన్నారు.ఈ బిల్లులో తెచ్చిన కొత్త నిబంధనల కారణంగా రాష్ట్రంపై ఏటా రూ.1,737 కోట్ల వరకు అదనపు భారం పడనున్నది. పనుల సంఖ్యను బట్టి ఈ భారం మరింత పెరిగే అవకాశం కూడా ఉన్నది.

ఇప్పటికే ఆదాయ, వ్యయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అప్పులతో పూడ్చుతూ వస్తున్న తెలంగాణకు.. మోదీ మోపిన అదనపు భారం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణురాజ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా ఫిషరీస్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, వేల్పూరు నర్సారెడ్డి, ముప్కల్ ముత్యం రెడ్డి, ధర్పల్లి బలరాజ్,మోర్తాడ్ రాములు, దొంకేశ్వర్ భూమేష్,నగర మహిళా అధ్యక్షురాలు రేవతి ,నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొయిన్, మైనార్టీ అధ్యక్షులు ఎజాజ్, పూల ఉష, చంద్రకళ, విజయలక్ష్మి ,ప్రీతం, రాజేంద్రప్రసాద్, అష్రఫ్,మలైకా, శుభం, మహేందర్, రమేష్, రాజ్ గగన్, బాలనర్సయ్య, రాజేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఐదేళ్ల పాలన ఓ సువర్ణ అధ్యాయం

- వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి
- బిరదవాడ గ్రామంలో

ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన ఓ సువర్ణ అధ్యాయమని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి పేర్కొన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నాయుడుపేట మండల పరిధిలోని బిరదవాడ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కోలాహలంగా పండుగ వాతావరణాన్ని తలపించేలా ఘనంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, యువత , కార్యకర్తలు , అభిమానులు,లతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పంచిపెట్టి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా అధికారం కోల్పోయిననూ జగన్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని అన్నారు. 2029 సంవత్సరంలో జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. దీనికి కారణం ఐదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందేలా నిష్పక్షపాతంగా అమలు చేయడమేనని ఆయన అన్నారు.వైఎస్ జగన్.. రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన నేత గా జన సంక్షేమమే లక్ష్యంగా.. అవినీతి రహిత, నిష్పాక్షికమైన పాలన అందించారని కొని ఆడారు. కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులెన్నో తీసుకువచ్చారని, మరీ ముఖ్యంగా ప్రభుత్వ సేవలను ప్రతీ ఇంటి గడప దగ్గరకి చేర్చడం.. ఆయన్ని అందరివాడిగా మార్చేసిందని . అలా జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజల్లో ఒక భరోసా కనిపించిందని ఆయన తెలియజేశారు.ఇచ్చిన మాటకు కట్టుబడటం.. దానిని నిలబెట్టుకోవడం.. విలువలు, విశ్వసనీయత వైఎస్ జగన్ నైజం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన చేశారని ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని. వైఎస్ జగన్ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమ చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఓ వైపు భారీ ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు.

## వ్యవసాయరంగాన్ని పండగ చేశారు

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని వైయస్ జగన్ నమ్ముతారని అన్నదాతలకు వైఎస్ జగన్ అండగా నిలిచారని వ్యవసాయరంగాన్ని పండగ చేసి చూపించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు పెద్దపీట వేయడంతోపాటు ఐదేళ్లలో రైతుల రైతుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు ఖర్చుచేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులకు రైతు భరోసా పథకంతో పెట్టుబడి సాయం అందించి.. అందరికీ అన్నంపెట్టే రైతన్నకు వైఎస్ జగన్ తోడుగా నిలిచారని అన్నారు .దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులపై ఆర్థిక భారం పడనీయకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం అమలు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ప్రభుత్వమే ప్రీమియం భారాన్ని భరించిందని వైఎస్సార్ సున్నావడ్డీ రాయితీ, పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్, రైతు భరోసా కేంద్రాలు, ఇన్ ఫుట్ సబ్సిడీ, యంత్ర సేవా కేంద్రాలు, వైఎస్సార్ అగ్రిలాబ్స్, వైఎస్సార్ పశు సంరక్షణ, జగనన్న పాల వెల్లువతో అన్నదాతకు వైయస్ జగన్ అండగా భరోసాగా నిలిచారన్నారు.

## ప్రజారోగ్య ముఖచిత్రాన్ని మార్చేశారు

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోని ప్రజారోగ్య ముఖచిత్రాన్నే వైఎస్ జగన్ మాచారని. గ్రామస్థాయికి ప్రభుత్వ వైద్యసేవలను విస్తరింప చేశారని. ఆరోగ్యశ్రీని బలోపేతం చేశారని కొనియాడారు. 108,104 సేవలు, గిరి పుత్రులకు బైక్ అంబులెన్సు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, 17 కొత్త మెడికల్ కాలేజీలు, వైఎస్సార్ కంటి వెలుగు, తల్లీ బిడ్డ ఎక్స్ప్రెస్, డాక్టర్ వైఎస్సార్ టెలీ మెడిసిన్ వంటి విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. కోవిడ్ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని దేశానికే ఆదర్శంగా వైఎస్ జగన్ ప్రభుత్వం నిలిచిందని గుర్తు చేశారు. ఉద్దానం కిడ్నీ వ్యాధుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ. కోట్లతో వైఎస్సార్ సుజల ధార మంచినీటి ప్రాజెక్ట్, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ - సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఘనత కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అన్నారు.

## చదువుల విప్లవం సృష్టించిన నాయకుడు జగన్

విద్యారంగంలో కేవలం సంస్కరణల కోసమే వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానికే దక్కిందని నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ క్లాస్ రూమ్ లు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు, అమ్మ ఒడి, గోరు ముద్ద, విద్యాకానుక, విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన వంటి పథకాలతో విద్యారంగం స్థితిగతులనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్చేశారని. చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వైఎస్ జగన్ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చాక విద్యా రంగాన్ని అత్యంత ప్రాధాన్యత రంగాల్లో ఒకటిగా గుర్తించిందని. ఈ నేపథ్యంలో దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని ఆనంద వ్యక్తం చేశారు.ముఖ్యంగా 'ఆర్థిక సమస్యలతో ఏ పేదింటి బిడ్డ చదువు ఆగి పోకూడదని ఉద్దేశంతో వారు బాగా చదవాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది నమ్మే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇంగ్లీష్ మీడియంలో చదువుకుని వారంతా ఉన్నతంగా ఎదగాలన్నది వైఎస్ జగన్ ఆకాంక్ష. అంతకు ముందు టీడీపీ ప్రభుత్వంలో సౌకర్యాలకు దూరమై కునారిల్లిన ప్రభుత్వ బడులకు జవసత్వాలు కల్పించి వాటిని కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా పరుగులు పెట్టించారు. వైఎస్ జగన్ ప్రభుత్వ చర్యలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు అంతకుముందెన్నడూ లేని రీతిలో పెరిగాయి. వివిధ రాష్ట్రాలు, దేశాలు, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్ లాంటి సంస్థలు ఏపీ విద్యా సంస్కరణలపై ప్రశంసలు కురిపించిన ఘనత కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.

## అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వు..

వైఎస్ జగన్ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వాతాతల పట్ల మానవత్వాన్ని కనబరుస్తూ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోనే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రతి నెలా ఒకటో తేదీన సూర్యోదయానికి ముందే అవ్వా తాతలు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలాంటి లక్షలాది మందికి వారి ఇంటికే వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి పరుగులు పెట్టించిన ఏకైక నాయకుడు జగన్

'అభివృద్ధి' అంటే ఏమిటో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసి చూపించారని అభివృద్ధి పరుగులు పెట్టించారని, సీఎం అయిన ఆరు నెలల్లోనే గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వేలాదిమంది ఆర్టీసీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారని,లక్షల మంది వలంటీర్లను ఏ నియమించి వారికి అండగా నిలిచారని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఇంటి వరదకే వాళ్ళ ఇంటికిలను పంపుతూ అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకొని వారి వద్దకే వాలంటీర్లను పంపి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. 17 మెడికల్ కాలేజీలు, నాలుగు పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, పేదలందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవడం ఖాయమని ముఖ్యమంత్రిగా రావడం తథ్యమని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలు సంతోషంగా ఉంటారని మళ్లీ ప్రజలు కొన్ని సంక్షేమ పథకాలు అందడం ఖాయమని ఆనంద వ్యక్తం చేశారు. భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా రాష్ట్ర ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు, యువత , పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆ సమయంలో చాలా భయపడ్డాను



మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల 'లోకా:చాప్టర్1' మూవీతో బాక్సాఫీసును షేక్ చేసింది. ఈ సినిమా అన్ని భాషల్లో విపరీతమైన ఆదరణ సొంతం చేసుకుని కలెక్షన్లతో సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లకు పైగా వసూలు చేసింది. దీంతో కళ్యాణి ప్రియదర్శన్ క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ప్రస్తుతం కళ్యాణి పలు చిత్రాల్లో నటిస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఈక్రమంలో.. తాజాగా, కళ్యాణి ప్రియదర్శన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొని షాకింగ్ కామెంట్స్ చేసింది. "లోకా: చాప్టర్1లో నన్ను సూపర్ హీరోగా ప్రేక్షకులు అంగీకరిస్తారో లేదో అని చాలా భయపడ్డాను. అందుకే సినిమా విడుదలై రివ్యూలు వచ్చేదాక గదిలోంచి బయటకు రాలేదు. నేనొక్కదాన్నే కాకుండా మా టీమ్ మొత్తం చాలా టెన్షన్ పడ్డాం. మేము ఎంత భయపడ్డామో అంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకుల నుంచి ఇంత ఆదరణ లభిస్తుందని అస్సలు ఊహించలేదు. రివ్యూలు చూశాక మా ఆందోళన మొత్తం మాయమైంది. రెస్పాన్స్ ఎలా ఉన్నా విమర్శలు రాకుండా ఉంటే చాలని భావించాం. మధ్యాహ్నం 3గంటల తర్వాత అందరం గదిలోంచి బయటకు వచ్చి సంబరాలు చేసుకున్నాం. అన్నింటికంటే ముఖ్యంగా, మేమందరం డొమినిక్‌పై నమ్మి ఈ ప్రాజెక్ట్ చేశాం. ఆ నమ్మకం లేకుండా ఈ సినిమా సాధ్యమయ్యేది కాదు. ఇంటర్వెల్ సన్నివేశం తప్ప, మేము చిత్రీకరించిన ప్రతిదీ స్క్రిప్ట్ ప్రకారమే ఉంది. ఇంటర్వెల్ సీన్‌ను డొమినిక్ అప్పటికప్పుడు వచ్చిన ఐడియా. కానీ సినిమా విడుదల తర్వాత ఇప్పటికీ అందరూ దాని గురించే మాట్లాడుకుంటున్నారు" అని చెప్పింది.

# అందుకే చాలా అవకాశాలు కోల్పోయాను



'ఝుమ్మంది నాదం' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ తాప్సీ మనందరికీ సుపరిచితమే. ఫస్ట్ మూవీతోనే మంచి విజయం సాధించింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. అలా అప్పట్లో ఓ రేంజ్‌కి ఎదిగిన ఈ చిన్నది ప్రజెంట్ టాలీవుడ్‌లో అంతగా సినిమాలు చేయడం లేదు. మరి దీనికి కావడం అవకాశాలు రాకపోవడమో, మరేదైనా కారణమా అనేది తెలియదు. ఇక ఈ చిన్నదాని పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మథియాస్ బో అనే బ్యాడ్మింటన్ ప్లేయర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పటినుంచి ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యి.. అక్కడ వరుస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా రాణిస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ తన హెయిర్ వల్ల చాలా అవకాశాలు కోల్పోయానని ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆమె మాట్లాడుతూ.. 'కెరీర్ తొలినాళ్లలో ప్రతి దర్శకుడు నా జుట్టు స్ట్రెయిట్ చేయించుకోమని అడిగేవారు. చాలాకాలం వరకు దర్శకులు గ్లామర్, స్టైలిష్ లుక్ అంటే కేవలం స్ట్రెయిట్ హెయిర్ మాత్రమే అనే ఆలోచనలో ఉన్నారు. రింగుల జుట్టు అంటే కేవలం రెబల్ రూల్స్ అని భావించారు. అందుకే రింగుల జుట్టు ఉన్న అమ్మాయి పాజిటివ్ పాత్రలకు పనికిరాదని భావించేవారు. కెరీర్ మొదట్లో నా హెయిర్ స్ట్రెయిట్ చేయించుకోవడానికి అంగీకరించాను. కానీ తర్వాత సినిమాలే కాకుండా బ్రాండ్ యాడ్స్ సంస్థలు సైతం నా జుట్టు స్ట్రెయిట్ చేయించుకోవాలని చెప్పడం నచ్చలేదు. నాకు యాడ్ చేయడానికి చాలా పెద్ద బ్రాండ్స్ ఆసక్తి చూపించాయి.. కానీ రింగుల జుట్టు కాకుండా స్ట్రెయిట్ హెయిర్ కావాలంటే నేను రిజెక్ట్ చేశాను.

## రవితేజ కొత్త సినిమా టీజర్.. నవ్వులే నవ్వులు



మాస్ మహారాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. సుధాకర్ చెరుకూరి ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నఈ చిత్రం సంక్రాంతికి అద్భుతమైన వినోదాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేయగా.. తాజాగా విడుదలైన టీజర్ అన్ని వయసుల ప్రేక్షకులకు పండుగ విందుగా ఉండబోతుందని స్పష్టమైంది. రవితేజ హ్యాపీ మ్యారేడ్ మ్యాన్, విదేశీ పర్యటనలో అనుకోకుండా మరొక మహిళ పట్ల ఎట్రాక్ట్ అవుతాడు. తర్వాత భావోద్వేగాల మధ్య నలిగిపోతూ.. గైడెన్స్ కోసం ఒక సైకాలజిస్ట్‌ను కలుస్తాడు.. తర్వాత హిలేరియస్ పరిస్థితులకు దారితీస్తుంది. ఫుల్ ఫన్ రైడ్‌గా ఉన్న టీజర్.. కిషోర్ తిరుమల మరోసారి నవ్వులు, సహజత్వంతో కూడిన నెరేటివ్‌తో ఆకట్టుకున్నట్లు అర్థమవుతుంది. రవితేజ తన బలమైన జోన్ అయిన కామెడీలోకి తిరిగి రాగా.. అతని హావభావాలు, అద్భుతమైన టైమింగ్ ప్రతి సన్నివేశాన్ని ఆనందదాయకంగా మార్చేస్తున్నాయి. గందరగోళానికి గురైన భర్త పాత్రను సహజంగా పోషించగా.. హ్యూమరస్ క్యారెక్టర్స్‌లో అతనికి సాటిలేదని మరోసారి గుర్తు చేస్తుంది. ఇక డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ తమ పాత్రల్లో అలరించగా.. సునీల్ పూర్తిస్థాయి వినోదాత్మక పాత్రలో కనిపించడం మరింత ఉత్సాహాన్ని నింపింది.

# ఆ స్టార్ హీరోతో నటించే అవకాశం రావడం ఎక్సైటింగ్‌గా ఉంది



కొంతకాలం గ్యాప్ ఇచ్చిన మలయాళ బ్యూటీ నజ్రియా మళ్లీ సినిమాలకు రీఎంట్రీ ఇవ్వడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్యతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుంది. 'సూర్య-47'వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో నస్లెన్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఇటీవల పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా మొదలైన ఈ మూవీ షూటింగ్ నేటి నుంచి ప్రారంభం అయినట్లు సమాచారం. ఈనేపథ్యంలో.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నజ్రియా ఆసక్తికర కామెంట్స్ చేసింది. "జితు మాధవన్ దర్శకత్వం వహించిన ాబతీఅఝ 47 కథాంశం చాలా ఆసక్తికరంగా, కొత్తగా ఉంటుంది. ప్రేక్షకులు ఒక అద్భుతమైన వినోదాన్ని పొందబోతున్నారని నేను ఖచ్చితంగా చెప్పగలను. పెద్ద స్టార్ అయిన సూర్య గారితో కలిసి పనిచేయడానికి ఎక్సైటింగ్‌గా ఉంది. సూర్య సర్‌తో నటించే అవకాశం రావడం నిజంగా సంతోషంగా అనిపిస్తుంది. ఆయన పని తీరు, డెడికేషన్ గురించి చాలా విన్నాను. ఇప్పుడు ఆయనతో కలిసి స్క్రీన్‌ను షేర్ చేసుకోబోతున్నాను. ఈ స్క్రిప్ట్ చాలా నచ్చింది. పాత్రలో పర్‌ఫార్మెన్స్‌కు మంచి స్కోప్ ఉంది. నా పాత్రకు సంబంధించిన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ, స్క్రిప్ట్ పాయింట్లపై కష్టపడుతున్నాను. దర్శకుడు కూడా నన్ను చాలా గైడ్ చేస్తున్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో ప్రత్యేక స్థానం సంపాదిస్తుంది. ఆడియన్స్ ఎప్పట్లాగే నన్ను ప్రేమిస్తారని నమ్ముతున్నా. ఈ కథలో ఎమోషన్, ఫన్, రొమాన్స్ అన్నీ ఉన్నాయి. స్టార్ హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గౌరవంగా ఉంది" అని చెప్పింది. అయితే ఇందులో నజ్రియా హీరోయిన్‌గా నటించనుందా? లేదా కీలక పాత్రలో కనిపించనుందా? అనేది క్లారిటీ రావాల్సి ఉంది.

# కుల వ్యవస్థ మీద 'దండోరా'.. ఆకట్టుకుంటున్న ట్రైలర్..



లవ్, ఎమోషన్, డ్రామా వంటి కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు చక్కటి సోషల్ మెసేజ్‌తో రూపొందిన చిత్రం 'దండోరా'. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా రిలీజ్ కాబోతుండగా.. ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'ఊరి బయట కొంత మంది శవాన్ని మోసుకెళ్తుంటారు. ఇంత దూరం శవాన్ని ఎందుకు మోసుకు రావాలని వారితో పాటు వచ్చే చిన్న పిల్లాడు అడుగుతాడు. దానికి వాళ్లు..'మన చావు పుట్టకులన్నీ ఆ ఊరి బయట రాసింద్రా ఆ దేవుడు..' 'విష్ణుగాడొచ్చి కాళ్లు పట్టుకున్నా పని కాదని సర్పంచ్ సాబ్ చెబుతున్నాడా అని నందుతో మురళీధర్ పాత్ర చెప్పగానే.. నువ్వు ఉన్నోడివి ఉండకుండా ఆ సర్పంచ్‌గానికి ఎందుకు చెప్పినావ్..వాడేమన్నా పెద్ద లాడ్డా' అని నందు చెప్పటం.. 'ఒటేసినావ్‌రా అని' నవదీప్ తన పక్క నుంచే వాడిని అడిగితే 'ఎంత పెద్ద మాటన్నావ్ సర్పంచ్ నీ గుర్తుకే గుద్దినా' అని వాడంటాడు. దానికి 'ఓటుకి గుద్దినావో.. క్వార్టర్ గుద్ది ఇంట్లో పండినావో ఎవడు చూసిండవయ్యా' అని నవదీప్ రియాక్ట్ కావటం.. 'ఒక ముద్దు పెట్టుకుంటానే అని రవికృష్ణ పాత్ర మణిక పాత్రను రిక్వెస్ట్ చేస్తే ఆమె ఏమో చెంప పగుల్తాది' అని సీరియస్‌గా వార్నింగ్ ఇస్తది. మరో సీన్లో అయితే శివాజీ సీరియస్‌గా ఒకర్ని కాలితో తన్ని..'భయపడ్డావా.. పడాలి' అంటూ వార్నింగ్ ఇవ్వటం.. ఊర్లో అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన నవదీప్ ప్రెసిడెంట్‌గా ఎన్నికవడం.. అక్కడి నుంచి ఊర్లో వచ్చే సమస్యలతో కుల పెద్దలకు, అతనికి మధ్య తలెత్తే ఘర్షణలు అద్భుతంగా చూపించారు. ఇలాంటి కుల వ్యవస్థ మీద ఆ గ్రామంలో ఎవరు దండోరా వేశారు.. చివరకు ఏం జరిగింది? అనేదే ఈ సినిమా.

# తండ్రి, కొడుకుల మధ్య బంధమే.. సన్ ఆఫ్..

సాయి సింహాద్రి సైన్మా పతాకంపై నిర్మాత సాయి సింహాద్రి హీరోగా నటిస్తూ... నిర్మించిన చిత్రం "ూ/ూ"(సన్ ఆఫ్). బత్తల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సీనియర్ నటుడు వినోద్ కుమార్ కీలక పాత్రలో నటించారు.కాగా ఈ చిత్రం టీజర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన హీరో.. "ఎప్పటి నుంచో ఇలాంటి కథను తెరమీద చూపించాలని వుంది. ఈ కథ రియల్ లైఫ్‌లో నాకూ, మా నాన్నకు కనెక్ట్ అవుతుంది.చాలా కథలు విన్నాను. చివరకు ఈ కథకి కనెక్ట్ అయ్యాను. ఎంతో ఎగ్జైటింగ్‌గా ఉంటుంది. ఇందులో డ్రామా, ఎమోషన్ కూడా ఉంటుంది. ప్రతి కొడుకు... తన తండ్రికి చూపించాల్సిన సినిమా ఇది. ఎంతో నిజాయితీగా సినిమాని తీశాం. దర్శకుడు ఏమి చెప్పారో అదే టీజర్‌లో చూపించారు. సీనియర్ నటుడు వినోద్ కుమార్ ఈ చిత్రానికి ఎంతో వెన్నుదన్నుగా నిలిచి కంప్లీట్ చేశారు. నేను చిరంజీవి గారికి డైహార్ట్ ఫ్యాన్‌ని. ఈ సినిమాను ఆయనకి చూపించాలని వుంది" అని తెలిపారు. నటుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ... "సన్ ఆఫ్ మూవీ ఒక రెగ్యులర్ ఫార్మాట్ సినిమా కాదు.. ఇది స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. రెగ్యులర్ లైఫ్‌లో ఓ తండ్రి, కొడుకుల మధ్య సాగే స్టోరీ ఇది. దర్శకుడు సతీష్ 45 నిమిషాలు స్టోరీ అద్భుతంగా నెరేషన్ చేశారు. వందకు పైగా సినిమాలు చేసిన అనుభవంతో చెబుతున్నా... దర్శకుడు జీనియస్' అని ప్రశంసలు కురిపించాడు.



# మంద బలం, అధికార బలం ఉందని గాంధీ పేరును తీసివేస్తున్నారు

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్చివేయడాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ చిత్రపటాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు నుండి గాంధీ పేరును తొలగించడం ముమ్మాటికి దుర్మార్గపు చర్య అన్నారు.మోదీ అమిత్ షా జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుండి మహాత్మాగాంధీ పేరు తోలగించినంత మాత్రాన ప్రజల గుండెల నుండి తొలగించలేరని గాంధీ పేరును తొలగించడం పట్ల మేధావులు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండిస్తున్నారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీ లో పేర్లే కాకుండా మహాత్మాగాంధీ పేరును కూడా తొలగించే కుట్ర కేంద్రం చేస్తుందని పేద ప్రజలకు ఉపయోగ పడే పథకాలను నీరుగారిచే ప్రయత్నం బీజేపీ చేస్తోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి మూల్యం చెల్లించాల్సి ఉంటుందని స్వాతంత్ర్య పోరాటం లో బిజెపి పాల్గందా అని ప్రశ్నించారు. గాంధీ నాయకత్వంలో భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగింది. మంద బలం,అధికార బలం ఉందని గాంధీ పేరును తీసివేస్తున్నారు. కానీ గ్రామాల్లో గాంధీ విగ్రహం తొలగించే దమ్ము ఉందా. మోదీ అమిత్ షా మీకు దమ్ముంటే గ్రామాల్లో ఉన్న గాంధీ విగ్రహాలను టచ్ చేయగలరా మీకు దమ్ముంటే గ్రామాల్లోని గాంధీ విగ్రహాలను టచ్ చేసి చూడండి. దేశంలోని నోట్ పై ఉన్న గాంధీ బొమ్మను తొలగించే సాహసం చేయగలరా. అసలు స్వాతంత్ర్యం ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేని బీజేపీ పార్టీ స్వతంత్ర సమర యోధుల త్యాగాలను విస్మరిస్తోంది. బీజేపీ పది సంవత్సరాల పరిపాలనలో పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకం తెచ్చారా. బీజేపీ దేశంలో ప్రజలను మతాల వారీగా ప్రాంతాల వారీగా విభజించి పాలిస్తుంది. బీజేపీ వెంటనే ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టాలి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభంజనం ఉంటుంది, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ఖాయం. రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తిరిగి గాంధీ పేరు పెడుతాం. రెండు సంవత్సరాలుగా ఫామ్ హౌస్ నుండి బయటకు రాని కేసీఆర్ నేడు కేవలం మునిగిపోతున్న బిఆర్ఎస్ పార్టీ కోసమే బయటకు వచ్చారు. ప్రజల కోసం ఏ మాత్రం కాదు మూడు రోజుల క్రితం బిఆర్ఎస్ ఎంపీలు మోదీని కలిస్తే కేసీఆర్ ఆరోగ్యం ఎలా ఉంది వారి ఆరోగ్యం కాపాడుకొమ్మని మోదీ కేసీఆర్ కు ఒక చీటీ పంపారు. మొన్నటి రోజున మోదీ కేసీఆర్ ఆరోగ్య పై ఆరా తీయడం దేనికి సంకేతం. బీజేపీ, బిఆర్ఎస్ చీకటి దోస్తానా నేడు బయట పడింది. ఇంకా ఎంత కాలం చీకటి దోస్తానా చేస్తారు. ఆనాడు నల్ల చట్టాలకు బిఆర్ఎస్ బీజేపీ మద్దతు ఇచ్చింది. ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగిస్తే బిఆర్ఎస్ నాయకులు నోరు ఎందుకు మెదపడం లేదు. కేసీఆర్ రెండు సంవత్సరాల తర్వాత బయటకు వస్తున్నారు. కెసిఆర్ పార్టీ కార్యాలయంకి రావడం కాదు అసెంబ్లీ కి రా అని అన్నారు. అసెంబ్లీలో ఎనిమిది లక్షల కోట్ల అప్పుల విషయంలో చర్చిద్దాం కెసిఆర్. కృష్ణా గోదావరి జలాలను రాయలసీమకు కెసిఆర్ అప్పనంగా అప్పజెప్పారు. మాజీ మంత్రి రోజా ఇంటికి వెళ్లి కెసిఆర్ రాయలసీమను రత్నాల సీమగా మారుస్తానని ఆనాడు చెప్పారు. కృష్ణ గోదావరి జలాలను రాయలసీమకు మళ్లిస్తానని కెసిఆర్ చెప్పినదానికి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం కూలిపోయినదానికి కెసిఆర్ క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువవ్వటంతో కెసిఆర్ బయటకు వచ్చారు.కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయింది.పంచాయతీ ఎన్నికల్లో 25 శాతంకు పడిపోయిన పార్టీ ని కాపాడుకోడానికి కెసిఆర్ బయటకు వస్తుండు.రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్నికల్లో బీజేపీ బిఆర్ఎస్ మైత్రి బయట పడింది.రాష్ట్రంలో బీజేపీ బిఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరేకత విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. రాబోవు రోజుల్లో బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలకు తగిన గుణపాఠం చెప్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లాలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు.పట్టణ అధ్యక్షులు, కార్యవర్గం, అన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గం, జిల్లా కార్యవర్గం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్.ఎస్సీ సెల్, బిసి సెల్, ఎస్టీ సెల్, చేనేత సెల్, మైనార్టీ సెల్, సేవాదళ్, ఎన్ ఎస్ యు ఐలలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## బూరుగుపల్లి సర్పంచ్ విజయంపై కేంద్రమంత్రి బండి అభినందనలు సన్మానం



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** బీజేపీ నాయకులు సాయి అక్షిత్ నేతఅత్వంలో ఆదివారం బూరుగుపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన పెంచాల సౌమ్యామహేష్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్‌లోని చైతన్యపురి మహాశక్తి ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ సర్పంచ్ ఎన్నికలో విజయం సాధించినందుకు పెంచాల సౌమ్య-మహేష్‌కు హఅదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివఅద్ధికి ప్రజలతో కలిసి పనిచేస్తూ, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. బండి సంజయ్ కుమార్ ను కలిసిన వారిలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గన్నారు.

## హనుమాన్ దేవాలయాన్ని కూల్చి నిర్మించిన అక్రమ నిర్మాణాలను ప్రారంభించిన చిన్నజీయర్ స్వామి

- దేవాలయాల పరిరక్షణలో తన పాత్రపై చిన్న జీయర్ స్వామి స్పష్టత నివ్వాలి
- హిందు దేవాలయాల పవిత్రతకు భంగం కలిగించే ఏ చర్యలనైనా రాష్టీయవానర సేన తీవ్రంగా వ్యతిరేకిస్తుంది



**హైదరాబాద్ (ప్రశ్నాన్యూస్)** ఫిలింనగర్ లోని హనుమాన్ దేవాలయాన్ని కూల్చి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న డి.ఎస్.అర్. బిల్డర్స్ నూతన ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి పాల్గోనడం పట్ల రాష్ట్రీయ వానరసేన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ధర్మ పరిరక్షణకు ప్రతీకగా భావించబడే స్వామి నుండి ఇలాంటి అంశంపై నైతిక స్పష్టత, బాధ్యతాయుతమైన వైఖరి ఆశించినను, ఆలయ కూల్చివేతపై వివాధాలు, విచారణలు ఎదుర్కొంటున్న వారితో కలిసి అక్రమ నిర్మాణాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం సమంజసం కాదని రాష్ట్రీయ వానరసేన తమ ఆవేధనను వ్యక్తం చేసారు. దీనిపై చిన్న జీయర్ స్వామి ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, దేవాలయ పరిరక్షణలో తన స్థానం ఏంటో బహిరంగంగా ప్రకటించాలని కోరారు. హిందూ దేవాలయాల పవిత్రతకు భంగం కలిగించే ఏ చర్యలనైనా రాష్ట్రీయ వానరసేన తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసారు.

## రైతుల ఆర్థిక అభివఅద్ధికి కృషి చేశాం

- తాజా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి
- రైతులతో కలిసి టాప్ ఫైవ్‌లో నిలిచాం



**ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్)** సహకార సంఘంలో అనేక సేవలు చేసి రైతులతో మమేకమై రైతుల ఆర్థిక అభివఅద్ధికి కృషి చేయడం జరిగిందని తాజా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సహకార సంఘాన్ని రూ. 30 కోట్ల టర్నోవర్తో ఐదో స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. పాలకవర్గంతో కలిసి ఐదున్నర సంవత్సరాలలో రైతులకు దీర్ఘకాలిక రుణాలు రూ. 49 కోట్లకు పైగా ఇవ్వడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా స్వల్పకాలిక రుణాలు రూ.26 కోట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు, ఎల్లారెడ్డిపేటలో సొంత భవనంతో పాటు గోదాము, సర్వేపల్లి లో గోదాంతోపాటు పెట్రోల్ స్టేషన్, రైతులందరికీ యూరియా అందజేయడం జరిగిందని వివరించారు. రైతులు సహకార బ్యాంకులో రుణాలు అప్లై చేసుకున్న 15 రోజుల్లోనే అందజేయడం జరిగిందని సమర్ధవంతంగా పనిచేయడం జరిగిందన్నారు. తమ పాలకవర్గానికి సహకరించిన మాజీ మంత్రి కేటీఆర్, నాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు నేవూరి వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 17,724 కేసుల పరిష్కారం



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 17,724 కేసులను పరిష్కరించడం జరిగిందని అందుకు గాను రూ.1,79,82,998/- లను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ తెలిపారు.కేసుల వివరాలు: ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, అదనపు ఎస్పీ శ్రీ. డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల - కమ్ - ఎఫ్ ఎ సి: కార్యదర్శి, డి ఎల్ ఎస్ ఏ శ్రీ.పి.లక్ష్మణాచారి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.జూపల్లి శ్రీనివాసరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.పెంట శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.చింతోజు భాస్కర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు అధికారులు, కక్షిదారులు పాల్గన్నారు.

## గ్రామాభివఅద్ధికి నాంది సర్పంచ్ సౌమ్య నేతఅత్వంలో తొలి సమావేశం

- గ్రామస్తులంతా పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ : పెంచాల సౌమ్యామహేష్ పిలుపు



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ పంచాయితీలో 2వ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు సోమవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు భారత రాజ్యాంగానికి విధేయతతో గ్రామాభివఅద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని ప్రమాణ స్వీకారం చేయనున్నామని, అనంతరం గ్రామ పంచాయితీ తొలి సమావేశం జరగనుందని ఇందులో అభివఅద్ధి పనుల ప్రాధాన్యతలు, గ్రామ సమస్యల పరిష్కారంపై చర్చించనున్నారని,ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామ పాలనకు నాంది పలకాలని గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య-మహేష్ గ్రామ ప్రజలను కోరారు.

## ప్రేమ, త్యాగం, శాంతికి ప్రతీక క్రిస్మస్ పండగ:డా. ఏ. రాజేశం



**అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్)** యేసు క్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, శాంతి సందేశాలను ప్రపంచానికి గుర్తుచేసే పవిత్రమైన సందర్భమని డాక్టర్ ఏ.రాజేశం అన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు ఇది అందరి హృదయాలలో ఆనందాన్ని ఐక్యతను నింపే పండుగ అని యేసుక్రీస్తు జననాన్ని పురస్కరించుకుని, జరుపుకునే క్రిస్మస్ మీ అందరి జీవితాలలో ఆనందాన్ని, వెలుగును తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ప్రధాన భూమిక పోషించిన రామలక్ష్మి, నితీష, అనురాధ, సుగుణాకర్ లను అభినందిస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రం సిబ్బంది, హైదరాబాద్ జిల్లా క్షయ నియంత్రణ కేంద్రం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ ఏ. రాజేశం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నిర్వాహకులు స్వీట్లు, కేక్, గిఫ్టులు అందించి ఒకరినొకరు అభినందించుకున్నారు.

## జిల్లాలో పొగమంచు నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి.

- వాహనాలను నెమ్మదిగా నడిపి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలి
- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు వాతావరణంలో దట్టమైన పొగమంచు ఏర్పడుతున్న నేపథ్యంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.పొగమంచు తీవ్రత పెరగడం వల్ల రాత్రి మరియు తెల్లవారుజామున రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు స్పష్టంగా కనిపించక రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. అందువల్ల అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు చేయకుండా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అత్యవసరంగా ప్రయాణించాల్సి వచ్చినప్పుడు వాహనాలను నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలని సూచించారు. తక్కువ వీక్షణ సామర్థ్యం కారణంగా మలుపులు, ఇతర వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరగవచ్చని పేర్కొన్నారు. ఈ సమయంలో హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వినియోగించాలని సూచించారు.ప్రయాణానికి ముందు వాహనాల స్థితిని తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మిక ఓవర్‌టేక్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రతి వాహనదారుడు తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

## నేడు కొలువుదీరనున్న గ్రామ పంచాయతీ పాలకులు

# బాధ్యతలే అసలు గెలుపు



గజ్జెల శ్రీనివాస్
(ప్రశ్న న్యూస్ ప్రతినిధి)




ఎన్నికల హడావుడితో గ్రామాల్లోని నాయకులు నిద్రలేని రాత్రులు గడిపారు. ఓటర్లను ఆకర్షించేందుకు విశ్వప్రయత్నాలు చేసి, ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ప్రచార పర్వాన్ని ముగించారు. మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 12,702 గ్రామ పంచాయతీలకు ప్రథమ పౌరుల నియామక ప్రక్రియ పూర్తైంది. ఈ నెల 22న (నేడు సోమవారం) అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి గ్రామ పాలకులుగా వారు కొలువుదీరనున్నారు. పోటీలో ఎంతమంది అభ్యర్థులున్నా చివరికి గెలుపొందేది ఒక్కరే. కానీ గెలుపుతో పాటు బాధ్యతలు కూడా అదే స్థాయిలో పెరుగుతాయని మరచిపోవద్దు. కొలువుతీరాక కక్షగట్టే ధోరణితో, స్వార్థపూరిత ఆలోచనలతో కాకుండా ఆదర్శవంతమైన పాలన అందించాల్సిన బాధ్యత నూతన పాలకులపై ఉంది. ఖర్చు పెట్టిన డబ్బును ఎలా రాబట్టుకోవాలన్న ఆలోచనకన్నా, గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్న దిశగా ఆలోచించాలి. అవినీతికి దూరంగా ఉండి, గ్రామ ప్రజలతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటూ, కుల-మత-వర్గ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూడాలి.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలి..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఎవరు ఏ పథకానికి అర్హులో గుర్తించి, నిజమైన లబ్ధిదారులకు ఫలాలు అందేలా కృషి చేయాలి. అయితే కొన్ని గ్రామాల్లో గెలిచిన అభ్యర్థులు పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, పథకాలను వర్గపరంగా మళ్లించడం కనిపిస్తోంది. ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి వ్యక్తి అభ్యున్నతి సాధించినప్పుడే నిజమైన గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది. అందుకే గ్రామ ప్రథమ పౌరులు నిస్వార్థంగా, నిజాయితీతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### పాలకుల ముందున్న ప్రజాసమస్యలు

కొన్ని గ్రామాల్లో ఏళ్లుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని, వేసవికాలానికి ముందే ప్రణాళికలు సిద్ధం చేయాలి. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి. సాంకేతిక కారణాలతో పేర్లు తొలగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా.? ఉపాధి హామీ పథకంలో నిరుపేదలకు పని దొరుకుతోందా.? రైతు బీమా, రైతుబంధు సక్రమంగా అందుతున్నాయా.? గృహ నిర్మాణాల్లో పేదలకు న్యాయం జరుగుతోందా.? పాఠశాలలు సవ్యంగా నడుస్తున్నాయా.? ఆరోగ్య కార్యక్రమాలు సమర్థంగా అమలవుతున్నాయా.? ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా.? ఇవన్నీ పర్యవేక్షించాల్సిన బాధ్యత గ్రామ పాలకులదే. రైతులకు ప్రాధాన్యం ఇచ్చి పంట రుణాలు, పంట నష్టపరిహారం అందేలా చూడాలి. వంద శాతం అక్షరాస్యత, పచ్చదనం, పరిశుభ్రత లక్ష్యంగా పని చేయాలి. దేశానికి ప్రధాని ఎంత ముఖ్యమో, గ్రామానికి సర్పంచ్ కూడా అంతే ముఖ్యుడు. గ్రామాభివృద్ధి సర్పంచ్ నిజాయితీ, చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుందన్న సత్యాన్ని కొత్త పాలకులు ఎప్పటికీ మరచిపోకూడదు. నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గానికి ఆల్ ది బెస్ట్.

## దమ్మాయిగూడలో

# ఆగని అక్రమ నిర్మాణాలు

### అధికారుల అండదండలతోనే షెడ్ల నిర్మాణాలు

దమ్మాయిగూడ (ప్రశ్న న్యూస్) దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు, షెడ్ల పర్వం కొనసాగుతూనే ఉంది. నిబంధనలను



తుంగలో తొక్కి యథేచ్ఛగా సాగుతున్న ఈ నిర్మాణాలపై ఫిర్యాదులు అందుతున్నా, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కన్నుసన్నల్లోనే ఈ అక్రమ దందా సాగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


### ప్రధాన రహదారి పక్కనే నిబంధనల ఉల్లంఘన..

దమ్మాయిగూడ నుంచి నాగారం వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన నిబంధనలకు విరుద్ధంగా భారీ షెడ్లు వెలుస్తున్నాయి. ముఖ్యంగా ఒక మద్యం దుకాణం కోసం నిర్మిస్తున్న షెడ్డు



వ్యవహారం ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ అధికారుల పరోక్ష సహకారంతోనే ఈ నిర్మాణం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరో విచారకరమైన విషయం ఏమిటంటే, ఒకవైపు మున్సిపల్ సిబ్బంది అండతోనే అక్రమ నిర్మాణాలు చేపడుతూనే, మరోవైపు అదే సిబ్బందిపై సదరు షెడ్డు నిర్వాహకులు దుర్భాషలాడుతున్నట్లు సమాచారం. నిబంధనలు అమలు చేయాల్సిన సిబ్బంది నోరు మెదపకపోవడం వెనుక ఉన్న అసలు కారణమేంటో అర్థం కాక విస్తుపోతున్నారు. లంచాలు ఇస్తే అధికారులు సిబ్బంది అక్రమాలను ప్రోత్సహించడం మున్సిపల్ చట్టంలో ఉందా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### అనుమతులు ఎక్కడ.?



నిబంధనల ప్రకారం భారీ షెడ్ల నిర్మాణానికి మున్సిపాలిటీ నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరి. కానీ, విచ్చలవిడిగా వెలుస్తున్న ఈ షెడ్లకు అనుమతులు ఎక్కడివని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, టౌన్ ప్లానింగ్ విభాగం అస్తవ్యస్తంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో వెలుస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలపై విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# హైడ్రా కమిషనర్ గన్‌మెన్ ఆత్మహత్యాయత్నం

- తన నివాసంలో సర్వీస్ గన్ తో కాల్చుకున్న కృష్ణచైతన్య
- ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స
- బతికే అవకాశాలు అంతంతమాత్రంగా ఉన్నాయని వైద్యులు చెప్పారన్న రంగనాథ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గన్‌మేన్, కానిస్టేబుల్ కృష్ణ చైతన్య ఆత్మహత్యాయత్నం ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. అత్యంత కీలకమైన విభాగంలో పనిచేస్తున్న ఒక పోలీసు అధికారి గన్‌మేన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం వెనుక ఉన్న కారణాలు సామాన్య ప్రజలనే కాకుండా, పోలీసు యంత్రాంగాన్ని కూడా విస్మయానికి గురిచేస్తున్నాయి. ఆదివారం ఉదయం తన నివాసంలో కృష్ణ చైతన్య సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎల్బీనగర్‌లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా ఆసుపత్రికి చేరుకున్నారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న చైతన్యను పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రంగనాథ్ కృష్ణ చైతన్య పరిస్థితి ప్రస్తుతం అత్యంత విషమంగా ఉందని, అతను ప్రాణాలతో బయటపడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని వైద్యులు తెలిపినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను రంగనాథ్ మీడియాకు వివరించారు. కృష్ణ చైతన్య కొంతకాలంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు వెల్లడించారు. సుమారు రెండేళ్ల క్రితం ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లే బారిన పడటంతో అతను భారీగా నష్టపోయినట్లు సమాచారం. ఈ ఆర్థిక సమస్యల ప్రభావం అతని వ్యక్తిగత జీవితంపై కూడా పడింది. మూడు నెలల క్రితం కుటుంబంలో గొడవలు జరగడంతో చైతన్య ఇల్లు విడిచి వెళ్లిపోయారని, అప్పటి నుండి అతను మానసిక ఒత్తిడి, నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఒక మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన చైతన్య ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అతని సహచరులను కలిచివేస్తోంది. ప్రస్తుతం కృష్ణ చైతన్యకు వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ఒక ఉన్నతాధికారి గన్‌మేన్ ఆత్మహత్యాయత్నం చేయడంతో పోలీసులు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అవగాహన, రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లేకు బానిసలై ప్రాణాలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పోలీస్ విభాగంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం పట్ల ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆన్‌లైన్ జూదం వల్ల కలిగే నష్టాలపై అవగాహన



కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఎంతైనా ఉంది. బెట్టింగ్ యాప్‌లే మాయలో పడి విలువైన ప్రాణాలను పణంగా పెట్టవద్దని అధికారులు కూడా హెచ్చరిస్తున్నారు.

## సరళమైన చట్టాలతోనే

# దేశాభివృద్ధి సాధ్యం

**- కర్ణాటకలోని హంపిలో ఆర్థిక శాఖ 'చింతన్ శిబిర్'**



బెంగుళూరు (ప్రశ్న న్యూస్) భారతదేశాన్ని 'వికసిత భారత్'గా మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలంటే సరళమైన చట్టాలు, నమ్మకంపై ఆధారపడిన పాలన చాలా కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వ్యాపార విధానాలను సులభతరం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారానే సమ్మిళిత వృద్ధి సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. కర్ణాటకలోని విజయనగర జిల్లా హంపిలో ఆదివారం జరిగిన కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖల 'చింతన్ శిబిర్'లో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో రెండు మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, సీబీడీటీ, సీబీఐసీ ఛైర్మన్లు, ముఖ్య ఆర్థిక సలహాదారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్లిష్టమైన చట్టాలను సరళతరం చేయాలని, ప్రజలు, సంస్థలపై అనుమానంతో కాకుండా నమ్మకంతో కూడిన పాలన అందించాలని మంత్రి సూచించారు. పన్ను ఎగవేతలను గుర్తించడం, విధాన నిర్ణయాల్లో పారదర్శకత పెంచడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై కూడా ఈ శిబిర్‌లో చర్చించారు. విజయనగర సామ్రాజ్యం సాధించిన విజయాలను గుర్తుచేస్తూనే, ప్రస్తుత అభివృద్ధి సవాళ్లను ఎదుర్కోవాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, దేశ ఆర్థిక ప్రగతికి అవసరమైన సంస్కరణలను వేగంగా అమలు చేయడమే ఈ చర్చల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## ఆర్‌ఎస్‌ఎస్‌ను బీజేపీతో

# ముడివేయడం పెద్ద పొరపాటు

- **కోల్ కతాలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకలు**
- **హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్**
- **ఆర్‌ఎస్‌ఎస్ పట్ల చాలామందిలో అపోహలు ఉన్నాయని వెల్లడి**



**కోల్కతా (ప్రశ్న న్యూస్)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా కోల్ కతాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ గురించి చాలామందిలో అపోహలు ఉన్నాయని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద తప్పు అని స్పష్టం చేశారు. బీజేపీలో అనేకమంది నాయకులు ఆర్‌ఎస్‌ఎస్ నుంచి వెళ్లినవాళ్లే అని, అంతమాత్రాన ఆర్‌ఎస్‌ఎస్ ను బీజేపీతో కలిపి చూడడం పొరపాటు అని అభిప్రాయపడ్డారు. సంఘ్ ఎవరి పట్ల విరోధభావంతో పనిచేయదని, హిందూ సమాజ ఐక్యత, సౌహార్ద్రత కోసమే పనిచేస్తుందని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. చాలామందికి ఆర్‌ఎస్‌ఎస్ అనే పేరు మాత్రమే తెలుసని, కానీ ఆర్‌ఎస్‌ఎస్ ఎలాంటి కార్యకలాపాలు నిర్వర్తిస్తుందో తెలియదని అన్నారు. సంఘ్ అభివఅద్ధి చెందడం కొందరికి నచ్చని విషయం అని వ్యాఖ్యానించారు. కేవలం హిందూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఆర్‌ఎస్‌ఎస్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని భగవత్ ఉద్ఘాటించారు.

## కొండగట్టు అంజన్న ఆలయ అభివఅద్ధికి రూ.35.19 కోట్లు మంజూరు చేసిన టీటీడీ

**- సీఎంకు, టీటీడీ ఛైర్మన్ కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ అభివఅద్ధి పనుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలియజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత తన ఇలవేల్పు శ్రీ ఆంజనేయ స్వామికి మొక్కులు చెల్లించుకునేందుకు కొండగట్టు క్షేత్రాన్ని దర్శించుకున్నానని, ఆ సమయంలో దేవస్థానంలో మౌలిక సదుపాయాలపై భక్తుల నుంచి వినతులు అందాయని ఆయన అన్నారు. దీనిపై ఆలయం వద్ద అభివఅద్ధి పనుల కోసం తాను టీటీడీకి ప్రతిపాదన పంపగా, ఆ మేరకు రూపొందించిన ప్రతిపాదనలకు టీటీడీ ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ నిధులతో భక్తుల సౌకర్యార్థం దీక్ష విరమణ మండపం, 96 గదులతో భారీ సత్రం నిర్మాణం చేపట్టనున్నట్లు పవన్ తెలిపారు. ఈ నేపథ్యంలో నిధులు మంజూరు చేసిన టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, పాలక మండలి సభ్యులు, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో, జేఈవోలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati